
# 21 వరకు అభ్యంతరాల స్వీకరణ

## రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆహ్వానించాలి

2లో...




# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 19 , సెప్టెంబర్ 2024 16 పేజీలు




2 లో..

# చిగురిస్తున్న.. ఆశలు



ప్రభాతవార్త - నల్లగొండ:

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్న మహిళల్లో గౌరవ వేతనం పెంపుపై ఆశలు చిగురిస్తున్నాయి. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న గౌరవ వేతనం వారికి ఏ మాత్రం సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. తాము అధికారంలోకి వస్తే గౌరవ వేతనం రూ.10వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం ఒక రూపాయి పెంచకపోగా, అనేక పోరాటాల ఫలితంగా గత ఏడాది బీఆర్ఎస్ ప్రభుత్వం వెయ్యి నుంచి రూ.3వేలకు పెంచింది. పెంచిన గౌరవ వేతనాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 ఏప్రిల్ నుంచి అమల్లోకి తీసుకవస్తామని హామీ ఇచ్చినప్పటికి, గత ఏడాది జూలై మాసం నుంచి ఇస్తున్నది. కేంద్ర రూ.1000, రాష్ట్ర ప్రభుత్వం రూ.2వేలు కలిపి మొత్తం రూ.3వేలు ఇస్తున్నారు.

- 23ఏండ్లుగా సేవలు
- మెనూ చార్జీలు అంతంత మాత్రమే
- గౌరవ వేతనం పెంపుపై మహిళల్లో ఆశలు.

2లో...

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి


- ఎస్ఎల్బిసి సొరంగ మార్గాన్ని త్వరలో పూర్తి చేస్తాం
- ప్రమాదాల నివారణకే పై వంతెనల నిర్మాణం.
- రూ.180 కోట్లతో పై ఓవర్ల నిర్మాణానికి భూమి పూజ
- యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను త్వరలో పూర్తి చేస్తాం
- రాష్ట్ర అర్అండ్బి శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు పర్చడంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అర్అండ్బి, సినిమాటోగ్రాఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలో రహదారి ప్రమాదాల నివారణకు రూ.180కోట్ల నిధులతో నిర్మిస్తున్న నాలుగు పైవంతెల పనులకు నల్లగొండపార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), కుందూరు జైవీర్‌రెడ్డిలతోకలిసి భూమి పూజ నిర్వహించారు.

# మౌనం వీడని అధికార యంత్రాంగం

2 లో..



భువనగిరి, ప్రభాతవార్త :

ప్రజల అవసరాల నిమిత్తం వినియోగించుకోవాల్సిన మార్టిగేజీ భూములు యాదాద్రి జిల్లాలో అనేక వెంచర్లలో మాయ మవుతున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వెంచర్లలో పది శాతం భూములను ప్రజల అవసరాల నిమిత్తం వదిలేసి మిగిలిన భూమిని ప్రభుత్వం నుంచి అనుమతి పొంది వెంచర్లు నిర్వహించాల్సి ఉంది. ఇదిలా ఉండగా ... రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో భూముల రేట్లు అమాంతం పెరిగిపోతున్నాయి. దీంతో జిల్లాలో రోజు రోజుకు పుట్టగొడుగుల్లా అనధికారిక వెంచర్లు ఏర్పాటు చేస్తూ ఫామ్‌ల్యాండ్ ముసుగులో రియలేస్టేట్ వ్యాపారులు అమాయక ప్రజలకు ప్లాట్‌లను అంటగడుతున్నారు.

- మాయమవుతున్న మార్టిగేజీ స్థలాలు
- జిల్లాలో రెచ్చిపోతున్న భూ బకాసురులు

# బీఆర్ఎస్‌కు హైకోర్టులో చుక్కెదురు

## -పార్టీ కార్యాలయం కూలగొట్టాలని హైకోర్టు ఆదేశం

నల్లగొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

16లో...



# చిగురిస్తున్న ఆశలు

ప్రభాతవార్త - నల్లగొండ:

**మొదటి పేజీ తరువాయి:** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజనం పథకం నిర్వాహకులకు ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.10వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది. అంతేగాకుండా మెనిఫెస్టోలో పెట్టింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధించి అధికారంలోకి రావడంతో నిర్వాహకుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి.

ఇరవై మూడేళ్లుగా సేవలు...

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థుల అత్యధిక మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే కావడం గమనార్హం. వారికి సరైన పోషకాహార తిండి లేక చాలా మంది పాఠశాలలకు రావడం లేదు. ఈ పరిస్థితిని గమనించిన అప్పటి కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రాల్లోని కొన్ని పాఠశాలల్లో 1995 ఆగస్టు 15వ తేదీ నుంచి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలులోకి తీసుకవచ్చింది. తరువాత 2001 నవంబర్ 28 నుంచి అన్ని పాఠశాలల్లో పథకాన్ని అమలులోకి తీసుకవచ్చారు. మొదట ఈ పథకాన్ని ప్రాథమిక పాఠశాలల్లో చదవే విద్యార్థులకు మాత్రమే అమలు చేయగా, 2007 అక్టోబర్ నుంచి 8వ తరగతి వరకు చదివే విద్యార్థులకు కూడా వర్తింపజేవారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని రోజులకు 9,10 తరగతులు చదివే విద్యార్థులకు కూడా పథకాన్ని అమలు చేశారు. 1 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి అయ్యే ఖర్చులో కేంద్రం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం కేటాయిస్తున్నది. 9,10 తరగతులు చదివే విద్యార్థులకు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చును భరిస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని 27,909 పాఠశాలల్లో చదువుతున్న సుమారు 26లక్షల మంది విద్యార్థులకు అమలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దొడ్డ బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నది. దీంతో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తూ భోజనాన్ని తింటున్నారు. పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలు చేసే బాధ్యతను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగించింది. ఇద్దరు, ముగ్గురు మహిళలు కలిసి భోజనాలను సిద్ధం చేసి వడ్డిస్తున్నారు.

మెనూ చార్జీలు అంతంత మాత్రమే...

మధ్యాహ్న భోజన పథకం అమలు కోసం నిత్యావసర సరుకుల మెనూ చార్జీలు కూడా అంతంత మాత్రంగానే ఇస్తున్నారు. ప్రభుత్వ బియ్యం మాత్రమే సరఫరా చేస్తుంది. నిర్వాహకులు మెనూ ప్రకారం చేసే వంటలకు తరగతుల వారీగా బిల్లులు చెల్లిస్తున్నది. 1 నుంచి 5వ తరగతి వరకు ఒక్కొవిద్యార్థికి రూ.5.45 చొప్పున, 6 నుంచి 8వ తరగతి వరకు ఒక్కొ విద్యార్థికి రూ.8.17, తొమ్మిది, పదవ తరగతి చదివే విద్యార్థులుక ఒక్కొక్కరికి రూ.10.67 చొప్పున చెల్లిస్తునారు. అలాగే వారానికి మూడుసార్లు ఉడకబెట్టిన కోడిగుడ్లను విద్యార్థులకు పెట్టాల్సి ఉంటుంది. వీటికి ఒక్కొ గుడ్డుకు రూ.5 మాత్రమే చెల్లిస్తున్నది. వాస్తవానికి బహిరంగ మార్కెట్లో ప్రస్తుతం ఒక గుడ్డు ధర రూ.6.50 నుంచి రూ.7 పలుకుతున్నది. రోజురోజుకు నిత్యావసర సరుకులు, కూరగాయలు ధరలు పెరుగుతుండడంతో ప్రభుత్వం ఇస్తున్న బిల్లులు ఏమాత్రం సరిపోవడం లేదని మహిళలు చెబుతున్నారు. ఈ పథకాన్ని అమలు చేస్తున్న ఒక్కొ వర్కర్లు కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.1000 చెల్లిస్తున్నది. 23ఏళ్ల గడుస్తున్నా కూడా అంతే గౌరవ వేతనాన్ని కేంద్రం ఇస్తున్నదని, ఒక్క రూపాయి కూడా పెంచలేదని నిర్వాహకులు చెబుతున్నారు పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది జూలై నుంచి అదనంగా రూ.2వేలు ఇస్తున్నది. కూడా వేతనం, నిత్యావసరాలు, వంట గ్యాస్ కోడిగుడ్లకు ఇచ్చే డబ్బులు సరిపోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 10గంటలకు వంట చేసేందుకు పాఠశాలలకు వెళ్లితే ఇంటికి తిరిగి వచ్చే సరికి మధ్యాహ్నం 3 అవుతుందని , ఆ తరువాత వేరే ఏ పనిచేసే పరిస్థితి లేదన్నారు. బయట కూలీకి పోతే రోజుకు రూ.500 నుంచి రూ.300 ఇస్తుండగా ఉపాధి హామీ కూలీకి వెళ్లి రూ.200తక్కువ రావని నిర్వాహకులు చెబుతునా న్నరు. ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.10వేల గౌరవ వేతనాన్ని వెంటనే అమల్లోకి తీసుకరావాలని, ఉచితంగా కోడిగుడ్డు, వంట సామాగ్రిని, వంట గ్యాసు సరఫరా చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి:.** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగంగా రైతులకు సాగునీరు అందించేందుకు శ్రీశైల సొరంగమార్గం పనులను వేగవంతం చేయడంతో పాటు ఎత్తిపోతల పథకాలకు ప్రాధ్యాతనిస్తున్నట్లు తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ప్రత్యేక చొరవతో ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి సహకారంతో అద్దంకి నార్కట్‌పల్లి ప్రధాన రహదారిపైప్రమాదాల నివారణకు పట్టణ శివారులోని రామచంద్రగూడెం వద్ద గల వైజంక్షన్, చిల్లాపురం నందిపాడ్,ఈదులగూడ చేరస్తా, చింతపల్లి క్రాస్‌రోడ్డు వద్దనిర్మిస్తున్న పై వంతెనలతో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతో పాటు ప్రమాదాల నివారణకు దోహదపడుతుందన్నారు. అమృత పథకం కింద రూ.316 కోట్లతో మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల మెరుగుదలలో భాగంగా హైదరాబాద్ నగరంలోనైపుణ్య అభివృద్ధి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా అభివృద్ధి చేయడంతో పాటురాబోయే అరేడు మాసాలలో యాదాద్రి పవర్‌ప్లాంట్ పనులు పూర్తి చేసి ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని భారీ ప్రాజెక్టులను నిర్మించినఘనత కాంగ్రెస్‌దేనని, ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహకారంతో ఎడమకాలువ లైనింగ్ పనులు పూర్తి చేయడంతో ఆయకట్టు చివరి వరకు సాగునీరుఅందుతుందన్నారు. స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే ప్లైవర్ల సమస్యలను పట్టించుకోకపోవడంతో ఎక్కువగా ప్రమాదాలు జరిగాయని, అభివృద్ధి చేసేవారికే ప్రజలు పట్టం కడతారన్నారు. ఆయన కనీసం సర్పంచిగా కూడా గెలవడన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిమర్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీనిఆశీర్వదిస్తే కాంగ్రెస్ మార్కు అభివృద్ధిని చేసి చూపుతామన్నారు. అక్టోబర్ నుండి రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డులతో పాటు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ వాణిజ్యపరంగా అత్యధిక రైస్‌మిల్లులు ఉన్న మిర్యాలగూడవంటి పట్టణంలో ప్లైవర్ నిర్మాణం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌సి మధుసూదన్‌రెడ్డి, క్యూబ్ హైవేస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, తహశీల్దార్ హరిబాబు, అర్అండ్‌బి ఎస్ఈ సత్యనారాయణ, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాకాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గోపగాని మాధవి, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, శేఖర్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్,నాయకులు పొదిల వెంకన్నయాదవ్, అజారుద్దీన్, అవుల దేవేందర్‌రెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి,భాణావత్ శంకర్‌నాయక్, గుండు నరేందర్, చలపతిరావు, సజ్జల రవీందర్‌రెడ్డి, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనస్వాగతం పలికారు.**

**వరదబాధితులకు 30 టన్నుల బియ్యం వాహనాలకు జెండా ఊపిన మంత్రి**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మహబూబాబాద్ జిల్లాలో నష్టపోయిన వరదబాధితుల కుటుంబాలను ఆదుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే

బత్తుల లక్ష్మారెడ్డి రైస్‌మిల్లర్లను కోరడంతో వెంటనే స్పందించిన మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ 30 టన్నుల బియ్యాన్ని వరద బాధితులకు పంపిణీ చేసేందుకుఅంగీకరించారు. బుధవారం 30టన్నుల బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర అర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ ఎంపికుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి),ఉపాధ్యక్షులు సంతోష్‌రెడ్డిలతో కలిసి వాహనాలకు జెండాఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ కోశాధికారి మాశెట్టి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ధనమల్లయ్య, రేపాల అంతయ్య, గుడిపాటి నవీన్,కర్నాటి లక్ష్మీనారాయణ, గందె రాము తదితరులు పాల్గొన్నారు.

# మౌనం వీడని అధికార యంత్రాంగం

భువనగిరి, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి:** వాస్తవంగా నూతనంగా వెంచర్లను ఏర్పాటు చేసుకుంటున్న రియలేస్టేట్ వ్యాపారులు వెంచర్ నిర్వహించే భూమిలో పది శాతం భూములను పార్కులు, ఆట స్థలాలు, గుడి నిర్మాణాల కోసం ఇలా ప్రజల అవసరాలకు సంబంధిత గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీల పేరిట మార్టిగేజీ చేయాల్సి ఉంది. లక్షల రూపాయలు విలువ చేసే పది శాతం భూములను ప్రభుత్వానికి కేటాయించాల్సి వస్తుందని, మరికొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు దొడ్డిదారిన అధికారులను మచ్చిక చేసుకుని అనధికారిక వెంచర్లను దర్జాగా నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. గత దశాబ్ద కాలంగా ప్రభుత్వం నుంచి అనుమతులు పొంది వెంచర్లు నిర్వహించే వ్యాపారస్తులు సైతం అనుమతులు పొందే సందర్భంలో గ్రామపంచాయతీలకు మార్టిగేజ్ చేసిన స్థలాలను సైతం మాయం చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. దీనికి తోడు వదిలిపెట్టిన భూములను రిజిస్ట్రేషన్ చేయడానికి నిబంధనలు అడ్డు వస్తుండడంతో నో ఎంట్రీ ప్లాట్ల కింద దర్జాగా విక్రయాలు జరుపుతున్న సంఘటనలు లేకపోలేదు. ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్ళినా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా ... మార్టిగేజ్ చేసిన పది శాతం భూముల్లో తాము ప్లాట్‌లను కొనుగోలు చేశామని, ఆలస్యంగా తెలుసుకుంటున్న అమాయక ప్రజలు నెత్తినోరు బాధుకున్నా సంఘటనలు అనేకం ఉన్నాయి. అధికారికంగా అనుమతులు పొంది ప్రజల అవసరాల నిమిత్తం వదిలిపెట్టిన 10 శాతం భూములను కొంతమంది రియాల్టర్లు మాయం చేస్తున్న భూములపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు అటువైపు దృష్టి సారించకపోవడం పట్ల పలు అనుమానాలు తావిస్తున్నాయి. నిబంధనల ప్రకారం లే అవుట్ ప్లాట్ల విక్రయాల సమయంలో సామాజిక అవసరాల కోం కేటాయిస్తున్న పది శాతం భూములను కొత్త రోజుల తరువాత కొంతమంది రియలేస్ట్ వ్యాపారులు దర్జాగా అమ్మివేస్తుండడం గమనార్హం. లే అవుట్ వెంచర్లకు ప్లాట్‌లు కొనుక్కుందామన్న ఆనందిస్తున్న కొనుగోలు దారులకు చివరి నిరాశ మిగిలుతున్న సందర్భాలు లేకపోలేదు. బడి, గుడి, పార్కు, సామాజిక కమ్యూనిటీ హాల్ భవనం కోసం కేటాయించిన స్థలాలను కాపాడాల్సిన అధికార యంత్రాంగం అటువైపు దృష్టి సారించడం లేదు. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని యాదగిరిగుట్ట, ఆలేరు, మోటకొండూర్, ఆత్మకూరు(ఎం), భువనగిరి, బీబీ నగర్, బొమ్మల రామారం, మోత్కూరు, చౌటుప్పల్ తదితర మండలాల్లో ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన వెంచర్లలో ప్రజల అవసరాల నిమిత్తం వదిలిపెట్టిన 10 శాతం భూములు మాయం అవుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనధికారిక వెంచర్ల నిర్వహిస్తూ ఫామ్‌ల్యాండ్ ముసుగులో ప్రభుత్వ ఆదాయానికి గండ్లు కొడుతూ అమాయక ప్రజలకు ప్రాణాలను అంట కటకటనంతో ఆటు అనుమత పొందిన వెంచర్లలో తమ సామాజిక అవసరాల నమిత్తం వదిలిపెట్టిన లక్షలాది రూపాయలను విలువ చేసే ప్రభుత్వ భూములను ఏ మేరకు కాపాడుతారో వేచి చూడాల్సిందే.

# మహిళా భద్రతలో షీ టీమ్స్ పని చేస్తున్నాయి.

## వేదింపులపై ఫిర్యాదు చేయాలి

## ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

ప్రభాతవార్త సూర్యాపేట :

మహిళా, విద్యార్థినుల రక్షణలో జిల్లాలో షీటీమ్స్ పోలీస్ సిబ్బంది పనిచేస్తున్నారని, వేదింపులకు గురవుతున్న మహిళలు, విద్యార్థినిలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, అవసరాన్ని బట్టి పిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపినారు. రద్దీ ప్రాంతాలు, కళాశాలలు, బస్టాండ్ ప్రాంతాల్లో షీటీమ్స్ సంచరిస్తూ వేదింపులకు పాల్పడుతున్న ఆకతాయిలను గుర్తించి స్పాట్‌లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, కేసు నమోదు చేయడం జరుగుతున్నది వేదింపులకు పాల్పడుతున్న వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. కుటుంబ తగదాల్లో భార్య భర్తలకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. మహిళల, విద్యార్థినుల పట్ల ఆకతాయి పనులకు పాల్పడుతున్న యువతను గుర్తించి వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారు అన్నారు. కోదాడ సబ్ డివిజన్ పరిధిలో గత నెలలో షీటీమ్స్ కార్యాలయం ప్రారంభించి మహిళ, విద్యార్థినుల రక్షణలో పటిష్టంగా పని చేస్తున్నారు. కోదాడ డివిజన్ పరిదిలో హాట్‌స్పాట్ ప్రదేశాలు గుర్తించి రక్షణ చర్యలు చేపట్టారు. డివిజన్ పరిధిలో గల 15 రోజులుగా 23 కౌన్సిలింగ్‌లు, 15 అవగాహన కార్యక్రమాలు, 25 కేసులు నమోదు చేయడం జరిగినది అన్నారు. జిల్లా వ్యాప్తంగా గత నెల రోజులుగా జిల్లాలో షీటీమ్స్ ఆధ్వర్యంలో 42 మందికి కౌన్సిలింగ్‌లు, 28 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు, 13 ఫిర్యాదులు స్వీకరించారు. ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని 45 కేసులు నమోదు చేయడం జరిగినది అన్నారు. వేదింపులపై హెల్ప్ లైన్ నంబర్ 8712686056 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.

# 21 వరకు అభ్యంతరాల స్వీకరణ

ప్రభాతవార్త సూర్యాపేట :

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 13న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ జాబితాలపై ఈ నెల 21 వరకు అభ్యంతరాలు ఆక్షేపణం ఉన్నట్లయితే గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించవచ్చని జిల్లా ఎన్నికల అథారిటీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోనే కలెక్టర్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ముసాయిదా జాబితాలను స్థానికంగా గ్రామపంచాయితీ మండల అభివృద్ధి కార్యాలయంలో జాబితా ప్రదర్శించడం జరిగిందని అట్టి జాబితాపై అభ్యంతారాల ఆక్షేపణలు ఉంటే ఈనెల 21లోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అంజేయాలని తెలిపారు. పార్టీ అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 26 లోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. తుది ఫోటో ఎలక్ట్రాన్ జాబితాను ఈ నెల 28న ఆయాగ్రామపంచాయతీ మండల అభివృద్ధి అధికారి కార్యలయంలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత జాబితా సాఫ్ట్‌గా పైన రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని తెలిపారు. 18న జిల్లాస్థాయి 19న మండల స్థాయిలో జరిగే సమావేశాలకు అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను తప్పక పిలవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరు జాబితా సరిచేయాలని, మరణించిన వారి పేర్లు తొలగింపు అడ్రస్ చెంజ్ ఆన్‌లైన్లో వచ్చిన ఫామ్స్‌ని విచారణ చేసి ఐటి టూల్స్ ద్వారా సరిచేయాలని తెలిపారు. ఈ రోజు వరకు 10,02,282 ఓటర్లకు గాను 9,14,259 ఓటులను పరిశీలించడం జరిగిందని 91.2% ఇంటింటి సర్వే పూర్తి చేయడం జరిగిందని దీనిలో 2001 వివిధ ప్రాంతాలకు మార్పులకు 4608 మంది ఓటర్లు చనిపోయినట్లుగా గుర్తించడం జరిగిందని, 1539 జాబితాలో ఫోటోలు సరిగా లేకుండా (బ్లర్) ఉన్నవి, 827 ఓట్లు డబల్ ఓట్స్‌గా గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జాబితాలో ఫోటో అడ్రస్ వివరాలు క్రాస్ చెక్ చేసుకోవాలని, ఒకే కుటుంబానికి సంబంధించిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సలహాలు సూచనలు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వీటిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ వివి అప్పారావు, డిపిఓ నారాయణరెడ్డి, ఎలక్షన్ సూపరింటెంట్ శ్రీనివాసరాజు, డి సెక్షన్ సూపరింటెంట్ పద్మారావు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వరరావు, బిజెపి పార్టీ నుండి అబీద్, సిపిఎంపార్టీ నుండి కోట గోపి, బిఆర్ఎస్ పార్టీ నుండి సత్యనారాయణ, బీఎస్పీ పార్టీ నుండి స్టాలిన్, న్యూడెమొక్రసీ డేవిడ్ కుమార్, ప్రజావాణి పార్టీ నుండి లింగిరి వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు: డీసీసీ అధ్యక్షులు

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:** కాంగ్రెస్ పారీన పార్లమెంటరీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని ఇది బీజేపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని నల్లగొండ డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్ విమర్శించారు. బుధవారం హాలియా ప్రధాన సెంటర్‌లో మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం మాట్లాడుతూ బీజేపీ అగ్రనాయకులు తమ స్థాయిని మరిచి రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, కమతం జగదీశ్వర్‌రెడ్డి, అంకతి సత్యం, నందికొండ రామేశ్వరీ, వెంపటి శ్రీనివాస్, ప్రసాద్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, చెరుపల్లి ముత్యాలు, గుర్రం అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన వల్లమల్ల నర్సమ్మ, కోనేటి యాదమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో బుధవారం తెలంగాణ డెయిరీ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా ఒక్కో మృతురాలి కుటుంబానికి రూ. 10వేలు చొప్పున పంపించిన రూ. 20వేల నగదును పార్టీ నాయకులు, ట్రస్టు సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపిటిసి సభ్యుడు పోలగోని స్వామి, మలిదశ తెలంగాణ ఉద్యమనేత పల్లపు బుద్దుడు, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్థన్, యాదవ సంఘం అధ్యక్షుడు బొడ్డుశ్రీను నాయకులు జనపాల శ్రీను, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్, మర్రి శ్రీకాంత్ మేడబోయిన శ్రీనివాస్, కురుపటి లింగయ్య, మర్రి అశోక్, మందుగుల కుమార్, పల్లపు రామకృష్ణ, మాదగోని నరేష్, బొడ్డు నర్సింహ, బొడ్డు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# నెత్తురోడిన రహదారి.. ఒకరు మృతి..పలువురికి గాయాలు

**నాగార్జునసాగర్ 18 ప్రభాతవార్త**

నాగార్జునసాగర్‌లోని దయ్యాల గండి వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే స్థానిక సిఐ బీసన్న తెలిపిన వివరాల ప్రకారం మొదట ఒక లారీకి చిన్న ప్రమాదం జరగడంతో లారీ డ్రైవర్ ఆ లారీని పక్కకు ఆపి మాట్లాడుతూ ఉండగా అంతలోనే సాగర్ నుంచి అతివేగంగా హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ ఒక్కసారిగా హైదరాబాదు నుంచి సాగర్ వైపుకు నెమ్మదిగా వస్తున్న రెండు కార్లను బలంగా ఢీకొనడంతో ఒక కారులో ఉన్న మహిళ అక్కడికక్కడే మృతి చెందిందని మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని అన్నారు. మృతి చెందిన మహిళ జోగులాంబ గద్వాల జిల్లా, కెటి దొడ్డి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రావణిగా గుర్తించడం జరిగిందని ఆమె స్వస్థలం పెబ్బేరు అని తెలిపారు. అయితే ఈమెకు ఇటీవల నిశ్చితార్థం జరిగి కొద్ది రోజులలో వివాహం జరగాల్సి ఉండగా తనకు కాబోయే భర్తతో కలిసి నాగార్జునసాగర్‌ను చూడడానికి వస్తుండగా ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో అనంతలోకాలకు వెళ్లిపోవడం చూపరులను కంటతడి పెట్టించింది. ప్రమాదానికి గల కారణం అక్కడ ఆగి ఉన్న లారీనే అని అక్కడున్న ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరిని స్థానిక ఏరియా కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ప్రమాదానికి గల కారణాలు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని కేఉ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బీసన్న తెలిపారు.





# పూలమాల వేసి నివాళులర్పించిన జూలకంటి రంగారెడ్డి

**కేతేపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కేతేపల్లి మాజీ సర్పంచ్ ఏళ్ళ అశోక్‌రెడ్డి తల్లి ఏళ్ళ సుమతమ్మ 85 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందినారు వారి భౌతిక దేహానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమతమ్మ తన కుమారుడు అశోక్‌రెడ్డి కమ్యూనిస్టు నాయకునిగా గ్రామ సర్పంచిగా ఎంపిటిసిగా ప్రజలకు చేసినటువంటి సేవా కార్యక్రమాల్లో ఆయనకు వెన్నుదన్నుగా ఉండి సహకారం అందించినటువంటి వ్యక్తి అని కొనియాడారు. అనంతరం సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుదాకర్‌రెడ్డి సిపిఐఎం పార్టీ సీనియర్‌నాయకులు నంద్యాల నర్సింహరెడ్డి, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదిర్శ వర్గ సభ్యులు కందాల ప్రమీల, సీనియర్ నాయకులు బోళ్ళనర్సింహరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చినవెంకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థుమారయ్య, సిపిఎం పార్టీ మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, గుండగాని శ్రీను, వంగూరి వెంకన్న, పెరిక మల్లయ్య, కర్ర సందీప్, గాదె సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# స్మశానవాటికలో దారుణం

**- వృద్ధురాలిపై దారుణం - వృద్ధురాలిపై యువకుడి అత్యాచారం**

**నల్లగొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** నల్లగొండలో జరిగిన సంఘటన సభ్య సమాజం తలదించుకునేల నల్లగొండలోని హిందూపూర్ నీళ్ల ట్యాంక్ వద్ద ఉన్న స్మశాన వాటిక వద్ద బుధవారం తెల్లవారుజామున ఘేర అవమానవీయ సంఘటన చోటు చేసుకుంది. ఉదయం నల్లగొండ మున్సిపాలిటీలో పనిచేసే స్వీపర్ మహిళ తన విధులలో భాగంగా రోడ్లు శుభ్ర ం చేస్తున్న సమయంలో కృష్ణ అనే యువకుడు మద్యం మత్తులో ఊగుతూ ఆమె మాయ మాటలను చెప్పి స్మశాన వాటి వద్దకు తీసుకెళ్లి ఒక్కసారిగా ఆమెపై బలవంతం చేసి అత్యాచారం చేశాడు. ఆపై అక్కడ నుండి పరారు అయ్యాడు. లేవలేని స్థితిలో పడిఉన్న మహిళ స్థానికుల సహాయంతో వన్‌టౌన్ పోలీసుకు తరలించగా ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. నిందితుడు కృష్ణను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. అతడి మీద గతంలో కూడా పలు కేసులు ఉన్నట్లు సమగ్ర విచారణ చేస్తున్నట్లు సమాచారం.

## నేరాలు-దారుణాలు

# ఓటర్ల జాబితాపై ఎంపిడివోకు ఫిర్యాదు



**చండూరు రూరల్, 18సెప్టెంబర్, ప్రభాతవార్త:** చండూరు మండలం పుల్లెంల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 13న విడుదల చేసిన గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాలో గ్రామంలో పూర్తి ఓటర్ల సంఖ్య 2411మంది ఉన్నారని, కానీ వార్డులవారిగా జాబితాలో ఒక్కొక్క వార్డులో ఒక్కో విదంగా పూర్తి ఓటర్ల సంఖ్య పొందుపరిచారని. పుల్లెంల గ్రామంలో 10 ఉన్నాయని, అన్ని వార్డుల్లో సమానంగా ఓటర్లను పొందుపరచాలని బుధవారం చండూరు పంచాయతీ అధికారికి పలువురు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, ఉయ్యాల సత్యనారాయణ, పేసర్ల హరీష్, ముక్కామల రాజు, పేసర్ల గౌతమ్ , తదితరులు పాల్గొన్నారు.

# భిక్షపతి గౌడ్ కుటుంబానికి ఆర్థికసాయం



**నకిరేకల్ 18 ప్రభాతవార్త:** నకిరేకల్ పట్టణం మున్సిపాలిటీ 8వ వార్డు కడపర్తి రోడ్ పైపుల కంపెనీ ఎదురుగా ఉన్న రాచకొండ భిక్షపతి గౌడ్ చిన్న కుమారుడు రాచకొండ సాయికిరణ్ గౌడ్ ఆకాల మరణం చెందగా ఇట్టి విషయం తెలుసుకొని నకిరేకల్ మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ కొండ శ్రీనుగౌడ్ వారి ఇంటికి వెళ్లి భిక్షపతిని పరామర్శించి వారి కుమారుని మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కీ.శే.కొండ నాగయ్య గౌడ్ ట్రస్టు ద్వారా ట్రస్ట్ చైర్మెన్ కొండ శ్రీను గౌడ్ భిక్షపతి గౌడ్ కుటుంబానికి రూ.5000 ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్, సొసైటీ ఉపాధ్యక్షులు భూపతి వెంకటనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి చనగాని రవిగౌడ్, కోశాధికారి కొండ యాదగిరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మాదగోని వెంకన్న గౌడ్, చౌగోని వెంకన్న గౌడ్, సభ్యులు శంభయ్య గౌడ్, రాచకొండ జానయ్య గౌడ్, రాచకొండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో టీచర్స్, విద్యా సంస్థల సమస్యలను పరిష్కరించాలి

**బీబీనగర్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** గురుకుల ఉపాధ్యాయుల, సంస్థల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిఎస్.యుటిఎఫ్, గురుకుల జెఎసి పిలుపు మేరకు టిజిఎస్‌డబ్ల్యూఆర్ఐఎస్ బీబీనగర్‌లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా టిఎస్.యుటిఎఫ్ సంఘీభావం తెలుపుతూ ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో నెలకొన్న ఉపాధ్యాయుల, విద్యా సంస్థల సమస్యలను పరిష్కరించాలని, గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని, శాస్త్రీయమైన టైం టేబుల్‌ను సవరించాలని, 010 పద్దు కింద వేతనాలను చెల్లించాలని, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ నియమాకాలకు స్వస్తి పలకాలని, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ వార్డెన్‌లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదరి ్శ ఎస్.సుధర్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వి.రమేష్, ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.



# రైతులను ఆదుకునేందుకు అహర్నిశలు కృషి

**-రైతులను రెచ్చగొట్టే ధోరణి**

**మానుకోవాలి**



నడిగూడెం,సెప్టెంబర్18,ప్రభాతవార్త : రైతులను ఆదుకునేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని రైతులను రెచ్చగొట్టే ధోరణి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మానుకోవాలని, యుద్ధప్రాతిపదికపై కాగిత రామచంద్రాపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు గండ్లు పడగా పనులు వేగవంతంగా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, పీసీసీ ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. బుధవారం గండి పడిన ప్రదేశాలను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు. పనులు జరుగుతుండగా ... చూస్తూనే కళ్ళులేని కబోధిలా బొల్లం మల్లయ్యయాదవ్ రైతులను రెచ్చగొట్టే ధోరణితో మాట్లాడడం సరైంది కాదని అన్నారు. రానున్న రోజుల్లో పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు సమయమనం పాటించి సహకరించాలన్నారు. జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసేందుకు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి హెలికాప్టర్‌లో తిరిగి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేసి నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పనులు నాణ్యతతో జరిగేలా చూస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీగా సూచనలు, సలహాలు ఇవ్వాలే కానీ రాజకీయాలు చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, కోదాడ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మాజీ ఎంపీపీ యాపాకుల జ్యోతి, నాయకులు కృష్ణారావు, విద్యాసాగర్, వెంకటేశ్వరరావు, ప్రసాద్, ధనమూర్తి, సుధీర్, బాణాల కవిత, ధనమూర్తి, సంధ్య, లింగారెడ్డి, నాగేశ్వరరావు, ప్రసాద్, భిక్షపతి, సతీష్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉండాలి

కోదాడ ప్రభాతవార్త:



విద్యార్థులు తమ విద్యార్థి దశ నుండే పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉండాలని మున్సిపల్ కమీషనర్ రమాదేవి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన స్వచ్ఛత–ఈ–సేవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే పరిసరాల, పరిశుభ్రతకు కట్టుబడి ఉండాలని, దీని కోసం సమయం కేటాయించాలని సూచించారు. విద్యార్థులు వారానికి రెండు గంటలు స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం పని చేయాలన్నారు. నేను, నా కుటుంబం, నా ప్రాంతం, నా గ్రామం నా పని ప్రదేశంలో పరిశుభ్రత కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో అనేక వ్యాధుల నుండి కాపాడుకోవచ్చు అన్నారు. అనంతరం విద్యార్థినులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గాంధీ, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కృష్ణారావు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, ఐజాజ్, స్రవంతి, అధ్యాపకులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది యాదగిరి, భవాని పాల్గొన్నారు.

## జగన్నాధపురంలో స్వచ్ఛతాహీ సేవా

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా పాఠశాలను పరిశుభ్రం చేశారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఒక్కంతుల భరత్ బాబు, గ్రామ కార్యదర్శి నర్రా అనిత ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాఠశాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందరం మొక్కలను విరివిగా నాటాలని, తద్వారా కాలుష్య రహిత వాతావరణం ఏర్పరచుకోవచ్చునని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

# గండ్లను పూడ్చడంలో విఫలం



**-ఎండుతున్న వరిపైర్లు**

నడిగూడెం,సెప్టెంబర్18,ప్రభాతవార్త : మండలంలోని కాగిత రామచంద్రాపురం వద్ద కురిసిన భారీ వర్షాలకు సాగర్ ఎడమ కాలువకు పడ్డ గండ్లను పూడ్చడంలో ప్రభుత్వం, అధికారులు వైఫల్యం చెందారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం గండ్లు పడిన ప్రదేశాన్ని పరిశీలించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పనుల్లో జాప్యం జరుగుతుండడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. వరిపైర్లు ఎండిపోతున్నాయని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గండ్లను పూడ్పించడంలో విఫలం చెందారని అన్నారు. 500ల ఎకరాలు నీటిపాలు అయ్యాయని అన్నారు. 50వేల ఎకరాలు ఎండిపోతున్నాయని అన్నారు. 20 రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాలయాపన చేయడం సరైంది కాదని అన్నారు. రైతుల పక్షాన నిలబడి ఉద్యమిస్తామని అన్నారు. యుద్ధ ప్రాతిపదికపై పనులు పూర్తిగావించి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు.

## పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించాలి

**-ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా బీజేపీ ధర్నా**

కోదాడ ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన వచ్చిన వరదలకు పంట కాలువలకు, చెరువు కట్టలకు, రహదారులకు పడిన గండ్లను నేటికి 18 రోజులైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలను నిరసనగా నేడు ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ధర్నాను నిర్వహించి ఆర్డీవో సూర్యానారాయణకు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇసుక మేట వేసిన ప్రతి ఒక్క ఎకరాకు రూ.50వేలు, పంట నష్టం జరిగిన ప్రతి ఎకరకు రూ.25వేలు, వ్యవసాయ బావి పూడికకు 50వేలు, బోరుకు రూ.25వేలు, మోటార్‌కు రూ.50 వేలు చెల్లించాలని బీజేపీ డిమాండ్ చేస్తుందనడనఅనరు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలువలు చిట్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, వంగవీటి శ్రీనివాసరావు, రామారావు, సిహెచ్.శ్రీనివాసరావు, కృష్ణప్రసాద్, వెంకటేశ్వర్ రెడ్డిలు, జిల్లా జనార్ధన్, జెల్ల నరసింహారావు, సైదులు, సాయి కృష్ణ, పండు, సాహెబ్, దాసు, శెట్టికిరణ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




## నష్టపరిహారం అందజేయాలి

నడిగూడెం,సెప్టెంబర్18,ప్రభాతవార్త : భారీ వర్షాలకు వరిపైర్లు దెబ్బతిన్నందున జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారాన్ని వెంటనే అందజేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. ప్రభుత్వం ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం అందజేస్తామని ప్రకటించి నేటికి అమలు చేయలేదని అన్నారు. జరిగిన నష్టం అంచనాలకే పరిమితం అయ్యిందని అన్నారు. మరోవైపు ఎడమ కాలువకు గండ్లు పడి మండలంలో సాగర్ నీరు నిలిచి పోవడంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే నష్టపరిహారాన్ని అందజేయాలని కోరారు.

## లోక్ అధాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం,సెప్టెంబర్18,ప్రభాతవార్త : సివిల్ కోర్టుల్లో బుధవారం నుంచి ఈ నెల 28 వరకు లోక్‌అధాలత్ నిర్వహిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై అజయ్‌కుమార్ కోరారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి కక్షీదారులు లోక్‌అధాలత్‌ను వినియోగించుకోవాలని అన్నారు. వివరాలకు 8712540846 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని అన్నారు.

## పక్కా భవనాలు నిర్మించాలి

నడిగూడెం,సెప్టెంబర్18,ప్రభాతవార్త : సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. పక్కా భవనాలు లేకపోవడంతో చాలిచాలని సౌకర్యాల నడుమ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వసతి గృహాలతో పాటు గురుకులాలు కూడా ఎక్కువ శాతం అద్దె భవనాలలోనే నిర్వహిస్తున్నారని అన్నారు. వేల రూపాయలు అద్దె చెల్లిస్తూ చాలిచాలని సౌకర్యాలతో నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి పక్కా భవనాలను నిర్మించాలని సతీష్ కోరారు.

## ఓటర్ జాబితాపై సమీక్ష సమావేశం

కోదాడ ప్రభాతవార్త: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఓటర్ జాబితాపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామచంద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని జాతీయ ప్రాంతీయ పార్టీల మండల స్థాయి అధ్యక్షులు ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు.

## గంధం వెంకటాద్రి మృతికి సంతాపం

మునగాల ప్రభాతవార్త: మాజీ జర్నలిస్టు రిటైర్డ్ గ్రంధాలయ అధికారి గంధం వెంకటాద్రి మృతి తీరనిలోటని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. బుధవారం మునగాల మండల కేంద్రంలోని ఆయన నివాసంలో భౌతిక గాయానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పది సంవత్సరాలు పాటు జర్నలిజంలో పని చేసి మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలు వెలుగులోకి తీయటంలో వెంకటాద్రి ప్రముఖమైన పాత్ర పోషించారని వారన్నారు. ఆయన నిస్వార్థంగా పనిచేసిన ధన్య జీవి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి కిన్నెర వెంకన్న, డివైఎఫ్ఐ మునగాల మండల కార్యదర్శి గడ్డం వినోద్ సామాజిక కార్యకర్త గంధం సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తార్ మృతి తీరని లోటు

మునగాల ప్రభాతవార్త: సత్తార్ మృతి తీరనిలోటని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని నర్సింహులగూడెం చెందిన ఉపాధ్యాయులు షేక్ సత్తార్ అకాల మరణం బాధాకరమన్నారు. పేద విద్యార్థులకు సత్తార్ విద్యాభ్యాసంలో తోడ్పడ్డారన్నారు. గ్రామస్తులను చైతన్యవంతులను చేయడంలో తనదైన శైలిలో కృషి చేశారన్నారు. అనంతరం పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ శ్రవణ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి ఆంజనేయులు, కత్తి భగత్, కుంచెం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త):



అంగన్వాడీ కేంద్రాల్లో తల్లులు, పిల్లలకు అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు అంగన్వాడీ టీచర్లు పేర్కొన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా చిట్యాల మండలం ఉరుమడ్ల, నేరడ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమంతో పాటు చిరుధాన్యాలు, ఆకుకూరల వల్ల కలిగే ప్రయోజనాలకు గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలకు అవగాహన కల్పించారు. ఆరు నెలల వరకు చిన్నారులకు తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని, తర్వాత అనుబంధ ఆహారం ఇస్తూ పాలన రెండేళ్ల వరకు తప్పనిసరిగా ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే బాలామృతం చిన్నారులకు వరం లాంటిది. ఇందులో అనేక పోషకాలు ఉంటాయని, చిన్నారులకు ప్రతిరోజు వంద గ్రాముల బాలామృతం తినిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు మాధవి, ఏఎన్ఎంలు రెబ్కా, స్వరాజ్యం, అంగన్వాడీ టీచర్లు గంట ధనమ్మ, అంజమ్మ, లలిత, అలివేలుమంగ, సుజాత, జ్యోతి, నాగరాణి, ఆశా కార్యకర్తలు పుష్పలత, పద్మ, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా తీర్మానంపై నేడు అఖిలపక్ష సమావేశం

చిట్యాల, సెప్టెంబర్ 18,(ప్రభాతవార్త):

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ఈనెల 13న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ జాబితాపై అభ్యంతరాలపై చర్చించడానికి నేడు అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో తెలిపారు. మండలంలోని వివిధ పార్టీల నాయకులు ప్రజలు హాజరై తమ అభ్యంతరాలను తెలుపవచ్చని సూచించారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

చిట్యాల, సెప్టెంబర్ 18,(ప్రభాతవార్త):




తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10వ తరగతి విద్యార్థులకు వైఆర్జీ కేర్ లింక్ వర్కర్స్ స్కీం నుండి ఆ సంస్థ లింక్ వర్కర్లు ప్రియాంక, బాల జ్యోతిలు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులకు అవగాహనతో పాటుగా ఎయిడ్స్ వ్యాధికి గురైన వ్యాధిగ్రస్తులు ఏ విధంగ తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను కూడా విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జి.మాధవి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో చతుర్విధ ప్రక్రియలను ఉపయోగించాలి

చిట్యాల, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త :

గణితంలో చతుర్విధ ప్రక్రియల ద్వారా విద్యార్థుల్లో భాషా సామర్థ్యం పెరుగుతాయని మండల నోడల్ అధికారి సైదా నాయక్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయుల బోధనను అభ్యాసన ప్రక్రియను పరిశీలించారు. విద్యార్థులచే చదివించి రాత పుస్తకాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన అమలుతీరును పరిశీలించి నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రంగా వంటచేసి విద్యార్థులకు అందజేయాలని మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంతటి సత్తయ్య ఉపాధ్యాయులు బాదం భిక్షపతి సరిత కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి శారద పుష్పలత తదితరులు ఉన్నారు.

## ఆటంకాలు లేకుండా పనులు నిర్వహించాలని వినతి

చిట్యాల, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త:



చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణ సమయంలో పట్టణంలోని ఇరువైపులా వ్యాపార వర్గాలకు ఆటంకాలు జరగకుండా పనులు చేపట్టేలా నిర్మాణ సంస్థకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్థానిక వ్యాపారులు వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, మేడిశెట్టి ఉమాశంకర్, ప్రొద్దుటూరు వెంకట్, జగిని వెంకన్న, ఇమ్మడి వెంకటేశ్వర్లు, బెలిదే సత్యనారాయణ, నీలా సత్యనారాయణ, ఇబ్రహీం, ఇమ్మడి వెంకన్న, గంటా శ్రీనివాస్‌రెడ్డి, జిట్టా చంద్రకాంత్, ప్రొద్దుటూరు కరుణాశంకర్, నకినాల సుధీర్ తదితరులున్నారు.

## గణేష్ లడ్డును రూ.1లక్ష16వేలకు దక్కించుకొన్న శ్రీనివాస్ రెడ్డి

పెద్దవూర, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త:



మండలంలోని బట్టుగూడెం గ్రామంలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ దగ్గర బుధవారం రూ.1లక్ష16వేలకు అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ శ్రీనివాస్ రెడ్డి -పద్మ దంపతులు లడ్డును కైవసం చేసుకోవడం జరిగింది. కలశం చెంబును రూ.10,016లకు కూన్‌రెడ్డి విజయ్‌రెడ్డి -అరుణ దంపతులు కైవసం చేసుకోవడం జరిగింది. పట్టు వస్త్రాలు సముద్రాల విజయ్ -వాసవిలు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కూన్‌రెడ్డి రామాంజిరెడ్డి, నక్కల నాగిరెడ్డి, గుంటుక కృష్ణారెడ్డి, కూన్‌రెడ్డి మధుసూదన్ రెడ్డి, గాలి లింగారెడ్డి, నక్కల శంకర్ రెడ్డి, చెన్న విజయ్ రెడ్డి, వీరారెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై అభ్యంతరాలపై నేడు రాజకీయ పార్టీ నాయకుల సమావేశం

పెద్దవూర, సెప్టెంబరు 18 (ప్రభాతవార్త:

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పెద్దవూర మండలంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో గ్రామ పంచాయతీ ఓటర్ లిస్టుపై 11గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. మండలంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఈ సమావేశానికి విధిగా హాజరు కావాలని కోరారు.

## విజేత యూత్ వద్ద అన్న ప్రసాద వితరణ

బీబీనగర్, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో గల విజేత యూత్ కురుమ సంఘం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం మాజీ వార్డు సభ్యులు కడెం ఉమాదేవి-పాంగురంగం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య, మాజీ సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, దొడ్డి మల్లయ్య, కడెం బక్కయ్య, కడెం సాయిలు, సాయిప్రసాద్, యూత్ సభ్యులు రావుల మహేష్, దొమడికె మహేష్, గొరిగె వెంకట్, శివ, అనిల్‌కుమార్, మిర్యాల సాయి, భాస్కర్, బాలకృష్ణ, ఇందూరి శ్రీశైలం తదితరులున్నారు.

## పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 18 (ప్రభాతవార్త:



పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కొండమల్లేపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పిల్లలు పాఠశాల నుండి ఇంటికి రాగనే వారు చదువుకునే విధంగా సమయం కల్పించాలని అన్నారు. పిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వకూడదన్నారు. ఎక్కువ సేపు టీవీలు చూడకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. పిల్లల చదువులో రాణించాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, బాలాజీ, సుధాకర్, గణేష్, అనురాధ, స్వాతి, శోభరాణి, సైదానాయక్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థుల వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబాకర్ చెక్కుల పంపిణీ

చౌటుప్పల్, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త



పేద ప్రజలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబాకర్ పథకం వరప్రసాదమని చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో మండలంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబాకర్ పథకాల కింద మంజూరు అయిన 47 లబ్దిదారులకు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.హరికృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, బొడిగె అరుణ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీల్లో ట్రినిటీ పాఠశాల విద్యార్థులలకు బహుమతులు

చౌటుప్పల్, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త

తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ట్రినిటీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. పాఠశాలకు చెందిన పి.సాత్విక్, బి.చరణ్‌సాయి, కె.గణేష్, ఎ.మణిదీప్, బి.మణి, అక్షిత, ప్రీతి, చరణ్య, కీర్తి, లోహితలు ఉత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ కెవిపి.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజులలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి ఆర్డిఓ శ్రీదేవి, మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కృష్ణారెడ్డిల చేతుల మీదుగా అవార్డులను అందించినట్లు తెలిపారు. కాగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినీ, విద్యార్థులను, యోగాసాన కోచ్ గోపాల్, కిరణ్, సుమతిలను పాఠశాలలో బుధవారం అభినందించారు.



# పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్, పొన్నం ప్రభాకర్‌కు ఘన స్వాగతం

## -ప్రతి కార్యకర్త ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*



వరంగల్ జిల్లా పర్యటనకు వెళ్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లను భువనగిరి పట్టణ బైపాస్ రోడ్డులో గల న్యూ వివేర హోటల్ సమీపంలో బుధవారం పట్టణ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శాలువాలతో సత్కరించి మెమొంటో బహుకరించారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ప్రపనిచేస్తున్న ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో సరైన సముచిత స్థానాలు కల్పిస్తామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కోసం నాయకులు అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో, మున్సిపల్ కార్పొరేషన్‌లలో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. పథకాలను ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పొత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్, పట్టణ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్, దర్గాయి హరిప్రసాద్, మంగ ప్రవీణ్, ఏడుమేకల మహేష్, సామల రవీందర్, ఆంజనేయ స్వామి, ఉపేందర్, నాకోటి రాము, హరీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జోలికి వస్తే దాడులు తప్పవు

## -బీజేపీ కేంద్ర మంత్రుల దిష్టిబొమ్మలు దగ్ధం

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఎడవల్లి వెంకటస్వామి పిలుపుమేరకు లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టు, బీజేపీ నేత తర్విందర్ సింగ్ మార్వా దిష్టిబొమ్మలను బుధవారం జిల్లా కేంద్రంలో జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు మాట్లాడుతూ.. దేశంలో రాహుల్ గాంధీపై పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలను చేయాలని బీజేపీ నాయకులు పూనుకున్నారని, కేంద్ర మంత్రి హోదాలో ఉండి అభివృద్ధి పనులపై సమీక్షించకుండా రాజకీయాలతో కాలక్షేపం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇలాంటి చర్యలు పునరావృతం అయితే ఎన్ఎస్‌యుఐ నాయకులు ఉపేక్షించకుండా బీజేపీ నాయకులను ఎక్కడ తిరగనివ్వకుండా రాళ్లతో దాడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏడుమేకల దుర్గాప్రసాద్, కొండోజు సాయి, ఉగ్గి ప్రసాద్, ఎండి.సద్దాం, సిరికొండ తేజ, కొండోజు రోహిత్, నవీన్, ఎండి.అపన్, ఆరిఫ్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరీశుని హుండీ ఆదాయం

*యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి హుండీ ఆదాయం లెక్కించిన ఆలయ అధికారులు బుధవారం యాదాద్రిలో స్వామి వారి కొండ కింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో ఆలయ అధికారులు సిబ్బందితో స్వామివారి హుండీ ఆదాయన్ని లెక్కించిన ఆలయ కార్య నిర్వహణ అధికారి భాస్కరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వామివారి ఆదాయం రూ.2,98,48,233 వచ్చినట్టు తెలుపగా మిశ్రమ బంగారము రెండు వందల ఐదు గ్రాములు, మిశ్రమవెండి ఐదు కిలోల ఏడు వందల పది గ్రాములు వచ్చినట్టు తెలిపారు. విదేశీ రూపాయాలు.. అమెరికా డాలర్లు 1261, ఆస్ట్రేలియా డాలర్లు 125, ఇంగ్లాండ్ పౌండ్స్ 65, యూఏఈ దిరమ్స్ 210, నేపాల్ రుపీస్ 730, సౌదీ అరేబియన్ రియల్ 537, సింగపూర్ డాలర్స్ 60, కతర్ రియల్ 3, ఒమన్ బైస 100, శ్రీలంక రూపీస్ 1000, యూరోప్ యూరో 125, థాయిలాండ్ భట్ 20, రష్యా రూబెల్ 50, మలేసియా రింగిట్స్ 22 వచ్చినట్టుగా ఆలయ ఈవో తెలిపారు.

# బేగంపేటలో ఓషన్ మహా కార్యక్రమం

*రాజాపేట (ప్రభాతవార్త):*

పోషన్ మహాలో భాగంగా బుధవారం రాజాపేట సెక్టర్‌లోని బేగంపేట గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సూపర్వైజర్ రమణ అధ్యక్షతన వివిఎన్‌హెచ్‌డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులందరని ఆహ్వానించి వారికి ఆరు నెలలు నిండిన ప్రతి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని తప్పకుండా అదించాలని, సరైన మయంలో అన్ని వ్యాధి నిరోధక టీకాలను తప్పకుండా ఇప్పించాలని బిడ్డ పెరుగుదలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు కూడా గమనించాలని తల్లులందరికీ సూపర్వైజర్ వివరించారు. ప్రతి గర్భిణీ స్త్రీ బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన సమయానికి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ప్రతినెల ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని చెప్పారు. సమావేశానంతరం ఆరు నెలలు నిండిన చిన్నారికి అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, ప్రభావతి, వసంత, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ ఆయాలు, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు పాల్గొన్నారు. రాజాపేట సెక్టర్‌లోని రాజాపేట మండల కేంద్రం, పాముకుంట, కాసాగూడెం, మల్లగూడెం, నిమిలా, పిట్టలగూడెం, నర్సాపురం, బసంతాపురం చల్లూరు, కాల్వపల్లి, రేణిగుంట గ్రామాలలో తల్లుల సమావేశం ఏర్పాటు చేసి అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తల్లులు పాల్గొన్నారు.

# బూరుగుపల్లిలో వ్యక్తి ఆత్మహత్య

*రాజాపేట (ప్రభాతవార్త):*




ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో జరిగింది. మృతుని కుమారుడు బొంత ప్రశాంత్ మంగళవారం రాత్రి 8 గంటలకు రాజాపేట మండల పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం బుధవార రాజాపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ వివరాలు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు బొంత నర్సింహులు(48) గ్రామంలో రోజువారి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఎనిమిదేళ్ల క్రితం భార్య అనారోగ్య కారణాలతో చనిపోయింది. భార్య చనిపోవడంతో తండ్రి మద్యానికి బానిసయ్యాడు. అనారోగ్య కారణాలతో మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. సుమారు 630 గంటలకు ఇంటి సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని చనిపోయాడని పేర్కొన్నాడు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని చూడగా తండ్రి ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందినట్లు గుర్తించిన్నట్లు ఫిర్యాదుతో పేర్కొన్నారు. తన తండ్రి మరణంపై తనకు, కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుమానాలు లేవని మృతుని కుమారుడు తెలిపాడు. ఇట్టి స్టేట్‌మెంట్‌పై ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




# వింత దృశ్యం చింత చెట్టుకు కల్లు...

*యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ఒక రైతు బావి దగ్గర ఉన్న చింత చెట్టుకి గత రెండు రోజులుగా కల్లు పారుతుంది.. ఈ దృశ్యాన్ని చూసిన గ్రామస్తులు ఆశ్చర్యపోతున్నారు. ఇప్పటివరకు వేప చెట్టుకు కళ్ళు రావడం చూసాము కానీ చింత చెట్టుకు కళ్ళు పారడం చూడలేదు అంటూ గ్రామస్తులు ఆశ్చర్యపోతున్నారు.

# శ్రీశైలంలో రఘునాధపురం ఆర్యవైశ్యుల వినాయకుని నిమజ్జనం

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట మండలం రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం వారు నెలకొల్పిన నవరాత్రి ఉత్సవాల వినాయకుని మంగళవారం శ్రీశైలంలో నిమజ్జనం చేశారు. రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో గ్రామంలోని పాల్గొన్నారు. తొమ్మిది రోజులపాటు విశేష పూజలను నిర్వహించి అనంతరం ప్రత్యేక వాహనంలో శ్రీశైలంకు బయలుదేరి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# రాజాపేట మండల ఉత్తమ ఉపాధ్యాయులకు 20న సన్మానం

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట మండలంలోని 11 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఈనెల 20వ తేదీన సన్మానం చేయనున్నట్లు ఎంఈఓ జంగిటి కృష్ణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులకు వివరాలు చెప్పారు. రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు బి.మంజుల, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ టీచర్ ఏ.మాధవి లత, చల్లూరు ఉన్నత పాఠశాల పిడి కే.వరలక్ష్మి, పాముకుంట ఉన్నత పాఠశాల గణితి స్కూల్ అసిస్టెంట్ టీచర్ డి.గణేష్, రఘునాధపురం ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ టీచర్ ఆర్.రవీందర్, రాజాపేట ప్రాథమ పాఠశాల టీచర్ నమిల శ్రీమతి తదితరులను ఎంపిక చేసినట్లు వివరించారు. ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఆమోదంతో ఈనెల 20వ తేదీన రాజాపేటలోని మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 1:30 గంటలకు అభినందన, సత్కార కార్యక్రమం నిర్వహించినట్లు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల సంఘాల వారు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# గురుకుల విద్యార్థుల తప్పిపోవడం పట్ల రవీంద్ర కుమార్ ఆగ్రహం

**సమస్యలకు కేరాఫ్‌గా గురుకుల పాఠశాల**

**కెసిఆర్ ప్రభుత్వంలో విద్యాపరంగా వెలుగు వెలిగిన**

**గురుకులాలుపట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**

**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**

*దేవరకొండ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*



మైనార్టీ గురుకుల పాఠశాలలో మంగళవారం ముగ్గురు విద్యార్థులు కనిపించకుండా తప్పిపోవడంపట్ల బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని కొండభీమనపల్లి పరిధిలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించి సిబ్బందిని, విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువైన వసతులతో సరస్వతి నిలయాలు సమస్యలకు కేరాఫ్‌గా మారాయని, అరకొర వసతుల మధ్య చదువు సాగుతుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో విద్యాపరంగా వెలుగులు వెలిగిన గురుకువాలు నేడు మసకబారుతున్నాయని తెలిపారు. వసతులు, సౌకర్యాలు కల్పనలో నిర్లక్ష్యం, సక్రమంగా అమలు కానీ మెన్, చదువు మొదలగు సమస్యలు వెక్కిరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం కాదు మొద్దు నిద్రను వీడిపాలన మీద దృష్టి పెట్టాలని అన్నారు. తక్షణమే గురుకుల పాఠశాలలు సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ జెండా దిమ్మెను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**– కార్మిక విభాగం మండల అధ్యక్షులు కొలను సతీష్‌గౌడ్**

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మెను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన చిట్యాల మండలం పేరేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామంలోని బిఆర్ ఎస్ పార్టీ జెండా దిమ్మె ధ్వంసం కావడాన్ని మంగళవారం ఉదయం గమనించిన స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇలాంటి ఘటనకు పాల్పడిన వారెవరై ఉంటారని పార్టీలో అంతర్గతంగా చర్చించుకున్నారు. పార్టీ దిమ్మెను ధ్వంసం చేసేంత అవసరం ఎవరికి ఉంటుందని దిమ్మెను ధ్వంసం చేయడం సమంజసం కాదని నాయకులు హితవు పలికారు. బిఆర్ఎస్ జెండా దిమ్మెను ధ్వంసం చేసిన వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆపార్టీ కార్మిక విభాగం మండల అధ్యక్షుడు కొలను సతీష్ గౌడ్ చిట్యాల పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎస్ఐ నకిరేకంటి ధర్మాను సంప్రదించగా విచారణ చేస్తున్నామని తెలిపారు.

## మున్సిపాలిటీలో నేడు పర్యటించనున్న ఎమ్మెల్యే

*దేవరకొండ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*

దేవరకొండ మున్సిపాలిటీలో నేడు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పర్యటించనున్నారు. ఉదయం 10.30 గంటలకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి అనంతరం 11.30 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు.

## ఊట్కూరు గ్రామంలో అత్యధిక లడ్డూ వేలం రూ.5,30,116

*నిడమనూరు, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:*

నిడమనూరు మండలం ఊట్కూరు గ్రామంలోని రామాలయ గుడిలో గురువారం నిర్వహించిన లడ్డూ వేలంలో 5 లక్షల 30 వేల 116 రూపాయల వేలం పాటను మద్దెల నగేష్ దంపతులను దక్కించుకున్నారు. నిడమనూరు మండలంలోనే రికార్డు స్థాయిలో ఇంత ధర పలికింది. ఈ సందర్భంగా లడ్డూ వేలం పాడిన నగేష్ దంపతులు మాట్లాడుతూ రామాలయ గుడిలో వినాయక చవితి సందర్భంగా లడ్డూ వేలం దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నిడమనూరు సహకార సంఘం డైరెక్టర్ కేశబోయిన జానయ్య, పండ్ల శ్రీనయ్య, బొల్లెపల్లి కోటయ్య, నర్సింగ్ సత్యనారాయణ, రమేష్, శ్రీరామ యూత్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



## మున్సిపాల్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా

**- స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించిన సిబ్బంది**

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*




హుజూర్‌నగర్ మున్సిపాల్టీ అధికారులు పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హి సేవ- 2024 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించడంతోపాటు స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ షేక్ యాకూబ్ పాషా మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సైదానాయక్, హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మేరిగ అశోక్, జెఏవో శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జన వేడుకలు

**సహకరించిన అన్ని శాఖల అధికారులకు,**

**సిబ్బందికి ధన్యవాదాలు**

**ఏఎస్‌పి శేషాద్రిని రెడ్డి**

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో గత రెండు రోజులుగా నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసినట్లు ఏఎస్పి శేషాద్రిని రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ నిమజ్జన వేడుకలు ఎంతో వైభవంగా, ప్రశాంతంగా జరిగాయని, సహకరించిన మున్సిపల్, రెవెన్యూ, దేవాదాయ, అగ్నిమాపక, ఇతర అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో జరిపి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ వారికి, సహకరించిన వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని గణేష్ మండపాల నిర్వాహకులకు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులకు, వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు, ధన్యవాదాలు తెలుపుతున్నామని ఏఎస్పి శేషాద్రిని రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.




## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన మిత్ర యువజన సంక్షేమ సంఘం సభ్యులు తెప్ప రాజు (అప్జల్) కు బుధవారం నివాళులు అర్పించారు. గూడూరు గ్రామానికి చెందిన రాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. సంఘీభావ సూచికంగా అసోసియేషన్ సభ్యులు రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. సమిష్టిగా సభ్యులు రాజు కుటుంబానికి అవసరమైన సమయంలో ఆదుకోవడానికి రూ. 10వేలను అందజేశారు. మిత్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సమాజ అభివృద్ధి, పరస్పర మద్ధతును ప్రోత్సహించడంలో తోటి స్నేహితుడి కుటుంబానికి ఆసరాగా తన వంతు సహాయాన్ని చేసి అంకిత భావాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంజి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

గంజి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం అంబేద్కర్ విగ్రహం వద్ద వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు జీవించాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గంజి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వార్డుల వారీగా ఓటరు జాబితా పై రాజకీయ పార్టీలతో సమావేశం

*వీణవంక, ప్రభాత వార్త:*



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వీణవంక మండ లంలోని 26 గ్రామ పంచాయతీల వార్డుల వారి ఓటరు జాబితా పై మండలంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యద ర్శులతో గుం వారం వీణవంక మండల ప్రజా పరిషత్ సమావేశం మందిరంలో అభ్యంతర సమా వేశం నిర్వహి ంచబడుతుందని, దీనికి అందరూ హజరై విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మెరుగు శ్రీధర్ బుధవారం తెలిపారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం : చిరుమర్తి



*కేతేపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కొర్లపాడు గ్రామంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుకు నోచుకోని మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం మహిళలకు పెన్షన్లు వికలాంగులకు రూ. 6వేలు, విద్యార్థినిలకు స్కూటీలు, రైతులకు కౌలు రైతులకు రైతు భరోసా రైతు భీమా వంటి పథకాలు అందజేస్తామని చెప్పిన ప్రభుత్వం విస్మరించిందని ఎద్దేవా చేశారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ సర్కార్ నేటికి గ్రామాలలో రైతులకు రుణమాఫీ కాలేదని రైతన్నలు ఆఫీసుల చుట్టూ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. రైతుల పట్ల అవగాహన లేని ప్రభుత్వం గత నెల రెండు మూడు తేదీలలో శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టులు నిండికుండలా నిండి దిగువకు నీరు వదిలి గోదారిలో కలిపారు తప్ప నల్లగొండ జిల్లాలో ఏ ఒక్క చెరువు కుంటలు నింపలేకపోయారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు విస్మరించిన ప్రభుత్వం నెలాఖరులోపు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బొప్పని స్వర్ణాలత సురేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, శివాలయ కమిటి మాజీ చైర్మన్ సత్యనారాయణ, మహేందర్‌రెడ్డి, నవీన్‌రావు, కొండేటి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలతో కూడిన ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

*చిట్యాలరూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*



గర్భిణులు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల తల్లీబిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునీత, రోజా తెలిపారు. బుధవారం చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, ఎలికట్టె గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల ఒనగూరే ప్రయోజనాలపై వారు ఆయా గ్రామాల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ కలిగినటువంటి ఆకుకూరలు, పాలు, గుడ్లు మొలకలు, మునగాకు, రాగులు సజ్జలు, జొన్నలు,శనగలు, బెల్లం ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత లేకుండా ఉంటారని దీంతో ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ క్యాదర్శులు వైష్ణవి, పరమేష్, ఏఎన్ఎంలు సరస్వతి, నాగరాణి, విజయ, హెచ్ఎంలు జానకి,రఘు, రెహాన, అంగన్వాడీ టీచర్లు లింగమ్మ, విజయలక్ష్మి, హేమలత, ఇందిర,అరుణ, ఆశకార్యకర్తలు షేక్ మున్నీసా, కొత్త సంతోష, ఆవుల సునీత, రజిత, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న తోటి ఉద్యోగస్తులు

**-టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్ కుమార్‌కు ఉద్యోగుల చేయూత**

**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేత**



*నల్లగొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*

ఉపాధిహామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్ కుమార్‌కు ఉద్యోగులంతా అండగా నిలిచి చేయూత నందించారు. గత నెండు నెలల క్రితం నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన సంజీవ్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. రాష్ట్ర వ్యాప్తంగా టెక్కికల్ అసిస్టెంట్ ఉద్యోగులంతా మృతి చెందిన సంజీవ్ కుమార్ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఉద్యోగులంతా కలిసి తమ వేతనం ద్వారా మొత్తం రూ. 5లక్షలు వసూలు చేశారు. బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చేతుల మీదుగా సంజీవ్ కుమార్ కుటుంబానికి రూ. 5లక్షల చెక్కును అందజేవారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ కుమారునికి ఎంప్లాయిమెంట్ గురించి మట్లాడటంతో పాటు పేస్కేల్ అంశాన్ని ఉద్యోగులంతా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వెంటనే స్పందించి ఈనెల 21 సెక్రటేరియేట్‌లో కలవాలని సూచించారు. పేస్కేల్ ఆంశాన్ని సీఎం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో మృతి చెందిన సంజీవ్ కుమార్‌కు ఉద్యోగులంతా కలిసి అండగా నిలిచి రూ. 5లక్షలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పీఎన్‌జీవో మాజీ అధ్యక్షులు ఏడుదొడ్ల వెంకట్‌రామ్ రెడ్డి, టీజీవో మాజీ అధ్యక్షులు గోన మోహన్‌రావు, ఉపాధిహామీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లింగయ్య, కో చైర్మన్ అంజి రెడ్డి, విజయ్ కుమార్, వెంకటరామిరెడ్డి, నరసింహచారి, శ్రీనివాసరావు, జగన్, కృష్ణ, రేణుకతో పాటు అన్ని జిల్లాల అధ్యక్షులు 100మంది పాల్గొన్నారు.

# గుడివాడ గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

*కేతేపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి వర్యులు డిఆర్ విజయ్ రామారావు పాల్గొనడం జరిగింది. గ్రామంలో ఉన్న ప్రజలకు సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జి నకిరేకంటి మొగులయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దగోని అంజన్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు మధుకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపనబోయిన కృష్ణ సభ్యత్వం కో కన్వీనర్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఓబిసి మోర్చా అధ్యక్షులు పగిల్ల దామోదర్, బూత్ అధ్యక్షులు కోళ్ళు సందీప్, తర్నోజు నర్సింహ, చారి, రాచకొండ జానయ్య, రొడ్డ శ్రీను, రాచకొండ సైదులు, చెవుగోని లింగయ్య, గుండగోని నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థుల అదృశ్యం కలకలం

**గురుకుల పాఠశాలలో విద్యార్థుల అదృశ్యం కలకలం**

**- పర్యవేక్షణ మరిచిన ఉన్నత అధికారులు**

**- మైనార్టీ గురుకుల విద్యార్థులు కనిపించకపోవడం గమనార్హం**

**- ఇంచార్జి ప్రిన్సిపాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

**- గురుకుల పాఠశాల వద్ద పలు విద్యార్థి సంఘాల ధర్నా**

*దేవరకొండ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*

గురుకుల పాఠశాల అనగానే అహ్లాదకరమైన వితావరణం మంచి చదువు, పౌష్టికాహారం, పర్యవేక్షణ అనుకుంటారు తల్లిదండ్రులు అక్కడ తమ బిడ్డలను చేర్పిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని వ్యవసాయం,కూలి, వృత్తి పనులతో దుర్భర జీవితం గడిపే తల్లిదండ్రులు ఎన్నెన్నో ఆశలతో గురుకులాల్లో చేర్పిస్తుంటారు. కానీ దేవరకొండ మండలం కొండభీమనపల్లి పరిధిలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలలో పరిస్థితిని చూస్తే మాత్రం వాటిపై అభిప్రాయమే మారుతుంది. ఇక్కడ ఉన్నత అధికారులు పర్యవేక్షణ లోపం, నిర్వాహకులు నిర్లక్ష్యంతో పాటు ఎన్నెన్నో సమస్యల కారణంగా విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ తరుణంలో ముగ్గురు విద్యార్థులు అదృశ్యమైన సంఘటన బుధవారం దేవరకొండలో కలకలం రేగింది. 10వ తరగతి చదువుతున్న ఎస్‌కె తోఫిక్ ఉమేర్ ( జాన్‌పహాడ్), అబ్దుల్ రెహమాన్ (కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి), ముజీబ్ (అనుముల మండలం హజారి గూడెం)కు చెందిన విద్యార్థులు మంగళవారం గోడదూకి పరారై కనబడకుండా పోయిన వ్యవహారం బుధవారం వెలుగులోకి వచ్చింది. పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్, సిబ్బంది ముగ్గురు విద్యార్థులు ఆదృశ్యం విషయాన్ని గమనించి ఆందోళనకు గురయ్యారు. విద్యార్థుల ఆచూకి కొరకు చుట్టుప్రక్కల వెతకడంతో పాటు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి, వెంటనే స్థానిక దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల భద్రత పట్ల డొల్లతనం బయటపడడంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పలు విద్యార్థి సంఘాల నాయకులు గురుకుల పాఠశాల వద్దకు చేరి ధర్నా కార్యక్రమం చేపట్టి పాఠశాల భద్రత వైఫల్యం వలన విద్యార్థులు వెళ్ళడం జరిగిందని వారిని వెతికి తల్లిదండ్రుల వద్దకు చేర్చాలని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఇంచార్జి ప్రిన్సిపాల్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.





# లౌకిక తత్వానికి విఘాతం కలిగిస్తున్న బిజెపి

## - సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నగేష్

*నేరేడుచర్ల సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*

దేశంలో లౌకిక తత్వానికి విఘాతం కలిగించేలా బిజెపి పావులు కదుపుతుందని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొదమగుండ్ల నగేష్ ఆరోపించారు. బుధవారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో సిపిఎం శాఖ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చాక భారత రాజ్యాంగాన్ని మార్చి అస్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను అమలు జరపాలని, ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. సిపిఎం పార్టీ ప్రతి 3 సంవత్సరాలకొకసారి మహాసభలు జరుపుకొని గ్రామ కార్యదర్శి నుండి జాతీయ కార్యదర్శి వరకు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభకు గౌరయ్య అధ్యక్షత వహించగా పెంచికల్‌దిన్న గ్రామ శాఖ కార్యదర్శిగా అల్వాల శ్రీధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో




సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, నాయకులు మర్రి నాగేశ్వరరావు, నందమూరి బాబూరావు, సుంకర వెంకటేశ్వరరావు, బొప్పని రాణమ్మ, పాలకొల్లు రాములమ్మ, నారాయణ, భిక్షం, రవి, శ్రీను, సైదమ్మ, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండ లయన్స్ క్లబ్

*నేరేడుచర్ల సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*




నిరుపేదలకు లయన్స్ క్లబ్ నిరంతరంగా అండగా ఉంటుందని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని జానల్‌దిన్నె గ్రామానికి చెందిన షేక్ మౌలానా కుటుంబానికి నేరేడుచర్ల టెస్లా స్కూల్ కరస్పాండెంట్ దాసరి సతీష్ సౌజన్యంతో అందించిన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవే మార్గంగా సేవే లక్ష్యంగా నిరంతరం నిరుపేదలకు అండగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్, రాపోలు నవీన్, తక్కెళ్ల నాగార్జున, శ్రీనులు పాల్గొన్నారు.

# సొసైటి ఆధ్వర్యంలో చేప పిల్లల పెంపకం చేపట్టాలి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న చెరువులో సొసైటి ఆధ్వర్యంలో చేప పిల్లలను పోసి పెంపకం చేపట్టాలని బుధవారం చెరువు సొసైటి పాలక మండలి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా చెరువు సొసైటి కన్వీనర్ ఇంజమూరి వెంకటయ్య మాట్లాడుతూ మత్స్య కారులు సొంత ఖర్చులతో చేప పిల్లలను చెరువులో పోస్తున్నందున ప్రజలు అర్థం చేసుకొని వాటిని దొంగలించవద్దని కోరారు. చెరువు లీజుకు ఇవ్వడం వల్ల సొసైటి అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, ఇప్పటికేసొసైటి నష్టంలో ఉందన్నారు. చెరువులను లూటి చేసి సొసైటి సభ్యులపైన దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో సిరికొండ నాగయ్య, యడవెల్లి చంద్రయ్య, సిద్ధవంగ సోమయ్య, పెండెం రాములు, సిరికొండ



మధు, యామగాని రాంబాబు, రామారి లక్ష్మయ్య, రామారావు, రవి, రాములు, దేవతయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

*నేరేడుచర్ల సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పంపిణీ చేశారు. పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ యల్లబోయిన వెంకటి రూ.60 వేలు, సోమనబోయిన పెద్ద నర్సయ్య రూ.60 వేలు, షేక్ షమీ రూ.15 వేలు, గాదుదుల శోభ రూ.18 వేల చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంచికల్‌దిన్న మాజీ ఎంపిటిసి వీరమాచనేని కృష్ణయ్య, వల్లంశెట్ల కృష్ణయ్య, పూట్నూరి భార్గవ్, సైదులు, పెరుగు నాగరాజు, సిద్ధవంగ ఆర్‌కె, పెండెం హరిబాబు, సిరికొండ రామకృష్ణ, కోడిరెక్క పవన్, నాయిని సైదులు, యమగాని నాగయ్య, యల్లబోయిన మధు, సిద్ధవంగు సైదులు, మచ్చ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత, దోమల నివారణ గురించి అవగాహన, వ్యాసరచనలు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం స్వచ్ఛత హి సేవ రెండవరోజు కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులందరికీ పరిశుభ్రత, దోమల నివారణ గురించి అవగాహన సదస్సులు, తదుపరి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మేళ్లచెరువు, వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంటతండా, మంగలికుంటతండా, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా గ్రామాల్లో విద్యార్థులందరికీ ఇంటి పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాల పరిశుభ్రత, మురికి నీరు నిల్వ లేకుండా ఎప్పటి కప్పుడు తొలగించుట, దోమలను నివారించుట, సీజనల్ వ్యాధులను అరికట్టుట గురించి విద్యార్థులందరికీ అవగాహన కల్పించారు. తదుపరి పారిశుద్ధ్యం, పరిశుభ్రత, దోమల నివారణ, వ్యాధుల పట్ల జాగ్రత్తల గురించి వ్యాస



రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీల కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత ప్రతిజ్ఞ

*నేరేడుచర్ల సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*




స్వచ్ఛత హై సేవ-2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపాల్టీ కార్యాలయంలో మున్సిపల్ పాలకవర్గం, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ ఛైర్‌పర్సన్ అలక సరిత, కమీషనర్ ఎడవెల్లి అశోక్‌రెడ్డి, 1వ వార్డు కౌన్సిలర్ కొణతం వెంకటరెడ్డి, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, షేక్ బాషా, తాళ్లూరి సాయిరాం, కొదమగుండ్ల సరిత, బాణోతు లలిత, వేమూరినాగవేణి, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, ఆర్పీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీగణపతిస్వామివారికి ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ అరకల గణపతిస్వామి ఆలయంలో, సువర్ణ కాలనీలో గల గణపతిస్వామి ఆలయంలో, రేయిన్ ఇండస్ట్రీయస్ ప్రియానగర్ కాలనీలో గల విజయ గణపతి ఆలయంలో బుధవారం సందర్భంగా సహస్రనామ అర్చనలు, పారాయణవలు, హోవములు, పంచామృత అభిషేకములు, హారతులు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యనాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణయాజి వెంకటనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ, ఆర్థిక సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలి

## - బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యలు, ధరల నియంత్రణపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని తెలిపారు. దేశంలో నిరుద్యోగ సమస్య ప్రతి సంవత్సరం పెరిగిపోతుందని కానీ ప్రభుత్వాలు వాటి సమస్య పరిష్కారం కోసం కృషి చేయకపోవడం బాధాకరం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 100 రోజుల్లో అన్ని పథకాలను అమలు చేయాలని కోరారు.

# మంత్రి కోమటిరెడ్డికి ఘనస్వాగతం

<u>*వేములపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*</u>

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వేములపల్లి మండలకేంద్రంలో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌నాగవెల్లి మధు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్, బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి, పల్లా వెంకన్న, పుట్టల వెంకన్న,పుట్టల గుర్వయ్య, బొంగర్ల వినోద్, బొంగర్ల గిరి, పుట్టల కృపయ్యలున్నారు.



# రైతులను ఇబ్బందులు పెడుతున్న బ్యాంకరు

<u>*వేములపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*</u>



బ్యాంకర్లు ఇన్సూరెన్స్ పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని మాజీ వైస్ఎంపిపి పాదూరి గోవర్ధన అన్నారు.బుధవారం స్థానికంగా అమె విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రుణీమాఫి చేయడంతో పెట్టుబడి సాయం కోసంబ్యాంకులకు లోను కోసం వెళ్తున్న రైతులను రూ.25వేల నుండి రూ.50వేల వరకు ఇన్సూరెన్స్ చేస్తేనే లోను ఇస్తామని బ్యాంకర్లు పేర్కొనడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతులు ఇన్సూరెన్స్ చేసేందుకు దళారులను అశ్రయించిఅధిక వడ్డీలకు డబ్బులు తీసుకొచ్చి ఇన్సూరెన్స్ చేసి క్రాప్‌లోన్లు ఎత్తుకుంటున్నారని అరోపించారు. దీంతో రైతులు అర్థికంగా ఇబ్బందులుపడుతున్నారని, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రైతులను ఇన్సూరెన్స్ పేరుతో ఇబ్బందులు పెట్టకుండా చూడాలన్నారు.అమె వెంట ఎం.రాంబాబు, జానకమ్మ, విఘ్నేష్, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అర్థిక సహాయం

<u>*వేములపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*</u>



వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన వల్లమల్ల సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబానికి అంబేద్కర్ యూత్ కమిటి అధ్వర్యంలో రూ.5వేల అర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. అనంతరం సంతాపం వ్యక్తం చేశారు. అర్థిక సహాయంఅందజేసిన వారిలో రెమడాల సతీష్, ప్రవీణ్, బాలయ్య, పరమేష్, సైదులు, జి.సైదులు, వెంకటేష్, దశరథ, రాజు, మస్తాన్‌లున్నారు.

# భక్తి శ్రద్దలతో గణేష్ నిమజ్జన శోభాయాత్ర

<u>*చింతపల్లి,18సెప్టెంబర్,(ప్రభాతవార్త):*</u>

చింతపల్లి మండల కేంద్రంలోని బంగ్లా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన గణనాధుని నిమజ్జన శోభాయాత్ర బుధవారం సాంప్రదాయ పద్దతిలో భక్తి శ్రద్దలతో అంగరంగవైభవంగా నిర్వహించారు. చిన్నారులు,మహిళలు,ప్రత్యేక నృత్య ప్రదర్శనతో ఊరేగింపు నిర్వహించారు.గణనాధునికి 9 రోజులపాటు ఘనంగా పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాలు జరిపారు.విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రమైన లడ్డును వేలం నిర్వహించదగా,పెద్ద లడ్డూ 8,5116రూపాయలకు కుకుడపు కృష్ణవేణి రామకృష్ణ దంపతులు దక్కించుకోగా,చిన్న లడ్డూను 51116 రూపాయలకు చినమోని మహేష్,ప్రశాంత్ బ్రదర్స్ దక్కించుకున్నారు.స్వామివారి మెడలో పైసల దండ కొప్పెర శివ 21116 రూపాయలకు కైవసం చేసుకున్నారు. వారిని బంగ్లా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# సైబర్ నేరాలను నియంత్రించడంలో విద్యార్థులు సహకరించాలి

<u>*- ఎస్ఐ జి.ముత్తయ్య*</u>

<u>*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*</u>



సైబర్ నేరాలను నియంత్రించే విషయంలో గ్రామీణ ప్రజలను విద్యార్థులు చైతన్యపరిచి పోలీస్ శాఖకు సహకరించాలని హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ య్య అన్నారు. బుధవారం పట్టణంలోని విజయ విద్యామందిర్ పాఠశాలలో సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం పోలీస్ జాతాతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి.ముత్తయ య్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఐపిఎస్ అదేశాల మేరకు సిఐ జి.చరమందరాజు సూచనలతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. యువత టెకా ్నలజీని అవగాహన చేసుకొని సైబర్ మోసాలకు లోనుకాకుండా ఉండటంతోపాటు ఎలా మోసాలు చేస్తారో గ్రామాలలో చదువు అవగాహన లేని గ్రామీణులను చైతన్యపరచాలన్నారు. యువత, విద్యార్థులు మత్తు మందుకు బానిసలు కాకుండా విద్యపై అవగాహన పెంచుకొని చదువులో రాణించాలన్నారు. మైనర్లు టు వీలర్, ఇతర వాహనాలు నడపరాదని. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గంజాయి, మత్తు మందుల విషయంలో సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలన్నారు. సైబర్ మోసాలు జరిగితే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిస్టర్ కుసుమ, ఏఎస్ఐ రమేష్, కానిస్టేబుళ్లు నాగరాజు, సత్యనారాయణ, హోంగార్డులు రవీందర్, సైదానాయక్, కళాబృందం సభ్యులు ఎల్లయ య్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలి

<u>*మోతె,18సెప్టెంబర్,(ప్రభాతవార్త):*</u>

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న 4 డిఏలను వెంటనే విడుదల చేయాలని జిల్లా కోశాధికారి వెంకటయ్య, కార్యదర్శులు వీరారెడ్డి,పాపిరెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని మామిళ్ల గూడెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ మండల మహాసభ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ నూతన పిఆర్‌సిని అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించేదిగా ఉందని తక్షణమే నూతన విద్యావిధానం ఆపాలని ఓపిఎస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాద్యాయుల జీవితాలకు భరోసా ఇచ్చే ఎఫ్‌డబ్ల్యూఎఫ్ పథకంలో టిఎస్ యుటిఎఫ్ సభ్యులందరూ చేరేలా చూడాలని కోరారు.అనంతరం టిఎస్ యుటిఎఫ్ నూతన మండల శాఖ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఏలె శీనయ్య,ప్రధాన కార్యదర్శిగా దామల్ల నరేందర్, ఉపాధ్యక్షులుగా కె.సాయిశ్యామ్, డి.చంద్రకళ,కోశాధికారిగా డి.శ్రీనివాస్,కార్యదర్శులుగా ఎం.యాదయ్య,ఎన్.లక్ష్మినారాయణ, బి.చాంప్ల,ఆర్.కృష్ణ,జి.కవిత,ఓట్ కన్వీనర్ వీరన్న, సాంస్కృత కమిటి కన్వీనర్‌గా ఆనంద్ కిషోర్,క్రీడా కన్వీనర్‌గా జి.శ్రీనివాస్,మహిళా కన్వీనర్‌గా ఉషశ్రీలను ఎన్నుకున్నట్లు తెలిపారు.






# గణేషునివద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం

<u>*చింతపల్లి,18సెప్టెంబర్,(ప్రభాతవార్త):*</u>



చింతపల్లి మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాధునివద్ద నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం మహాన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వరికుప్పల వెంకట్‌రాములు ,మమత దంపతులు ఘనంగా నిర్వహించారు.మొదట విఘ్ననాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని,పాడి పంటలతో సంతోషాలతో ఎలాంటి ఆర్థిక నష్టం వాటిల్లకుండా ఉండాలని వినాయకుని మనసారా ప్రార్థించారు.అనంతరం మహాన్నప్రసాద వితరణ కార్యక్రమానికి చేయూతనందించిన వరికుప్పల వెంకట్‌రాములు,మమత దంపతులను గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు శాలువాతో సత్కరించారు.

# ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్దలతో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలి

<u>*మిర్యాలగూడ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*</u>



ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్దలతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని గ్రామ యూత్ కమిటి అధ్యక్షులు నీరుడు శివ అన్నారు.బుధవారం మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సుమారు800మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కొండా వీరయ్య, యనమళ్ల అనిల్, నీరుడు అంజయ్య, కొండా నరేందర్‌తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో విద్యార్థులకు చేయూత

<u>*మిర్యాలగూడ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*</u>

మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్‌లోని యుపిఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు 140 భోజనం ప్లేట్లు లయన్స్‌క్లబ్ అఫ్ మిర్యాలగూడచైతన్య జనసేవ సంఘం దివ్యాంగక్లబ్ అధ్వర్యంలో సోమ అండమ్మ, కిరణ్‌కుమార్, నరేష్‌కుమార్‌ల జ్ఞాపకార్థం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోల సైదులుముదిరాజ్, సింగు రాంబాబులు అందజేశారు. విద్యార్థులను అదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఛైర్మన్ బియంనాయుడు, ప్రధానోపాధ్యాయులు నరసింహనాయక్,మండల నోడల్ అధికారి మంగ్యానాయక్, ఎపిపిసి ఛైర్మన్ శివరంజని, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క శైలజ, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లంబోదరుని శోభాయాత్ర

### రూ. 46 వేలు పలికిన లడ్డు వేలంపాట

ప్రభాతవార్త సూర్యాపేట :

జిల్లా కేంద్రంలోని వరసిద్ధి వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బాలాజీ నగర్ ఆర్టీసీ కాలనీలో 3వ వార్షికోత్సవం సందర్భంగా గణనాధుని విగ్రహం వద్ద లంబోదరుని శోభాయాత్ర బుధవారం ఘనంగా జరిగింది. ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లడ్డూ వేలం పాటలో జిల్లా కేంద్రం అక్షర స్కూల్ సమీపంలోని బాలాజీనగర్ ఆర్టీసీ కాలనీకి చెందిన మామిండ్లపల్లి మాధవి ఉపేందర్ 46 వేలకు లడ్డూ, లడ్డూ లక్కీడ్రాలో కళ్లెం అన్విత దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక ఉత్సవ సమితి కమిటీ సభ్యులు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండి శుభాలు కలగాలని నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో



ఘనంగా నిర్వహించిన ముగ్గులు, స్కూల్ గేమ్, చైర్, చెస్, పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో విగ్రహం దాత పావురాల నరసింహ పద్మ, భూతరాజు రాజేష్, రమేష్, మామిడ్లపల్లి శివకుమార్, పావురాల ఉదయ్‌కుమార్, కంచు కొమ్ముల రామనర్సయ్య, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖలన్నింటినీ భర్తీ చేయాలి

### బిసి నేత ధనుంజయ నాయుడు

పెన్‌పహాడ్,18సెప్టెంబర్,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలలో ఖాళీగాఉన్న ఉద్యోగాలన్నింటిని భర్తి చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయ నాయుడు కోరారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా 23 జిల్లాలు ఏర్పడ్డాయని రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలలో వేలాదిగా3 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తక్షణమే పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత 10 సంవత్సరాలుగా పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు పెరిగిపోయాయని,వాటిని భర్తీ చేయాలన్నారు.బిసి డిక్లరేషన్ అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావాలని బిఇస కుల గణన,రిజర్వేషన్ లేకుండా స్థానిక ఎన్నికలకు సిద్ధం కావడం సరికాదని



కామారెడ్డి బిసి రిక్లరేషన్ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీని గుర్తు చేశారు.గత 77 సంవత్సరాలుగా పాలకులు రిజర్వేషన్లు,కుల గణన విషయంలో బిసిలను మోసం చేస్తూనే ఉన్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా నాయకులు చిలకరాజు శ్రీను,దోమకొండ భాస్కర్,వెంకట్‌రాజు పాల్గొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార వారోత్సవాలు

నూతనకల్,18సెప్టెంబర్,(ప్రభాతవార్త):

ఈ నెల 1 నుండి 30 వరకు జరిగే పోషణ్ మాసం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఐఎల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో పౌష్టికాహారవారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు ,చిన్నారులకు అక్షరాభ్యాసం,అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులచే దేశనేతల వేషధారణలను ప్రదర్శింపజేశారు. అనంతరం ఐసిడిఎస్ సిడిపివో శ్రావణి మాట్లాడుతూ పౌష్టికాహారం లోపంవల్ల కలిగే నష్టాలను గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు ,తల్లిదండ్రులకు వివరించారు.ఎంపిడివో సునీత మాట్లాడుతూ తల్లిబిడ్డలు తప్పకుండా పోషకాలు కలిగిన పౌష్టికాహారం తీసుకోవాలని ,అలాంటప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.కీసర అశ్రిత రెడ్డి,ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజులత,పద్మ,ఎంపివో శశికళ,పిహెచ్‌ఎస్ తారమ్మ,సూపర్వైజర్ చిన్ని,అంగన్వాడీ కార్యకర్తలు,గర్భిణీ స్త్రీలు , చిన్నారుల తల్లిదం డ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు,సలహాలపై సమావేశం

### ..రాజకీయ పార్టీలకు ఎంపిడివో విజ్ఞప్తి

### ..ఖచ్చితమైన ఓటర్ల జాబితా కోసం ముసాయిదా

చింతపల్లి,18సెప్టెంబర్,(ప్రభాతవార్త):

రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు,సలహాలు ఏమైనా ఉంటే తెలియజేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను ఎంపిడివో సుజాత బుధవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ మేరకు ఆమె ప్రకటనలో పలు విషయాలు పేర్కొంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 13న గ్రామ పంచాయతీ వార్డులవారి ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలియజేయడానికి మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులచే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతి పార్టీనుండి ఒకరికి మించకుండా సకాలంలో హాజరై రెండవ గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల గ్రామ పంచాయతీవారిగా ప్రదర్శించబడిన ఓటర్ జాబితాపై తగు సూచనలు ,సలహాలు ఇవ్వాలని కోరారు. ఏవైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సదరు అభ్యంతరాలను రాతపూర్వకంగా అందజేయాలని ఆమె ప్రకటనలో కోరారు.



## నూతన తహసీల్దార్‌గా రమాకాంత్ శర్మ

చింతపల్లి,18సెప్టెంబర్,(ప్రభాతవార్త):



చింతపల్లి మండల నూతన తహసీల్దార్‌గా రమాకాంత్ శర్మ బుధవారం బాధ్యతలను చేపట్టారు. వీరు యాదాద్రి జిల్లా సివిల్ సప్లైస్ నుండి ప్రమోషన్‌పైన మండలానికి వచ్చారు.ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ విజయకుమార్ హైడ్రాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రమాకాంత్‌శర్మ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు,కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిఆస్తనని అన్నారు. సిబ్బంది అందరూ తమ విధులపట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉడి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# సూర్యాపేట వార్త

## గణపయ్య ఆశిస్సులు అందరిపై ఉండాలి

మోతె,18సెప్టెంబర్,(ప్రభాతవార్త):



విఘ్నాలు తొలగించే మహా గణపతి ఆశిస్సులు ప్రజలందరిపై ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పచ్చిపాల వేణుయాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డులో గ్రామంలో గణపతి వద్ద వేణు యాదవ్,ఉమ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఉత్సవ కమిటి సభ్యులు మండవ రాము,పజ్జూరి నాగరాజు, బొడ్డు వెంకట్, కార్మికుల రవి,కుంచం నవీన్,మధు,సంతోష్,సాయి , చందు,తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన గణేష్ శోభాయాత్ర సంబురాలు

పెన్‌పహాడ్,18సెప్టెంబర్,(ప్రభాతవార్త):



గత 9 రోజులు నర్విఘ్నంగా పూజలు అందుకున్న గణపతిని మండలంలో అనిరెడ్డి గూడెం గ్రామంలో వినాయకుడి నిమజ్జన సంబరాలు అంబరాన్నంటాయి.కార్యక్రమానికి ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి, ప్రథమంగా వినాయకునివద్ద పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖశాంతులతో ,పాడిపంటలతో వర్థిల్లాలని వేడుకున్నారు అనంతరం శోభాయాత్రను లాంచనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి,చింతరెడ్డి వాసుదేవరెడ్డి,కన్నెబోయిన వెంకన్న యాదవ్, చల్లా లింగారెడ్డి,పార్టీ యువజన నాయకులు లొడంగి విజయ్ యాదవ్,లొడంగి వినయ్ యాదవ్,చల్లా నిఖిల్‌రెడ్డి,కారింగుల గణేష్ గౌడ్,కారింగుల లింగస్వామి, శ్రవణ్ యారి,కోవాకుల సంతోష్,గ్రామ ప్రజలు,నిర్వాహకులు,పాల్గొన్నారు.

## డిఎస్పీ మండల కన్వీనర్‌గా నరేష్

త్రిపురారం,18సెప్టెంబర్,(ప్రభాతవార్త):

ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్‌గా జొన్నలగడ్డ నరేష్‌ను ఎన్నుకున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ తలారి రాంబాబు ,జిల్లా కన్వీనర్ పొట్టిపాక శ్రీనివాస్‌లు తెలిపారు.బుధవారం స్థానిక మండల కేంద్రంలో డిఎస్పీ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.మండల కోకన్వీనర్‌లుగా అన్నెపాక ప్రశాంత్, బొల్లంపల్లి నాగరాజు,,కోశాధికారిగా బొల్లంపల్లి వెంకట్, మండల కమిటి సభ్యులుగా బాషపాక(ఫోటో)శేఖర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతన కార్యవర్గం పార్టీ సంస్థాగత పటిష్టత కొరకు కృషి చేయాలని ఆన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ వంగాల సతీష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



# పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించాలి

భువనగిరి (ప్రభాతవార్త):

ప్రతి ఇంటిని సర్వే చేయాలని, పక్కాగా పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్షాలోమ్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు అయిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిటర్నింగ్ ఆఫీసర్లు అయిన తహాశిల్దార్లతో ఇంటింటి సర్వే ద్వారా చేపడుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని మండలాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్లకు ఇంటింటి సర్వే, ఓటరు జాబితా సవరణపై, యాప్ వినియోగంపై, ఫామ్ 6,7,8 నిర్వహణ పట్ల తగిన శిక్షణ అందించాలని, సంబంధిత రిజిష్టర్లను పక్కాగా నిర్వహించేలా చూడాలని, ఏఆర్ఓలు, ఎఈఆర్ఓలు ప్రతి పోలింగ్ స్టేషన్‌ను నిర్ణీత సమయంలో తనిఖీ చేయాలని సూచించారు. ఇంటింటి సర్వేకు ఇప్పుడు మంచి అవకాశం, వెసులుబాటు ఉందని, సర్వేలో కుటుంబాల వివరాలు, అడ్రస్సులు సరిగా పరిశీలించాలని, ఫోటోలు, అడ్రసులను, తప్పులను చోట సరిచేయాలని తెలిపారు. దెబ్బతిన్న పోలింగ్ కేంద్రాల స్థానంలో కొత్త పోలింగ్ కేంద్రాలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలను పాటించాలని, కుటుంబ సభ్యుల నుండి మరణ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. బూత్ లెవెల్ అసిస్టెంట్లను నియమించేలా రాజకీయ పార్టీలకు లేఖలు వ్రాయాలని, డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితాలను వారికి ఇవ్వాలని తెలిపారు. అలాగే మార్చుడు ఎలక్టోరల్ జాబితాను, దివ్యాంగులు, ఓల్డ్ ఏజ్ ఓటర్ల పరిశీలన జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. క్రమం తప్పకుండా ఈవీఎం గోడాములను, రిజిష్టర్ల నిర్వహణను తనిఖీ చేయాలని తెలియజేశారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించాలని, ఓటర్ల వివరాలను పరిశీలించాలని, మార్పులు చేర్పులపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తూ జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరిని ముందస్తుగానే గుర్తించి ఓటరు నమోదు చేపట్టాలని తెలిపారు. అనంతరం భువనగిరి పట్టణంలోని మాస్కుంట 52 నెంబర్ పోలింగ్ కేంద్రాన్ని, రాయగిరి 49, 50 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పరిశీలించారు.



# స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## -భువనగిరి మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అందించే సహకారంతో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని భువనగిరి మండల విద్యాశాఖాధికారి నాగవర్ధన్ రెడ్డి కోరారు. బుధవారం భువనగిరి మున్సిపల్ పరిధిలోని హుస్నే నాబాద్ ప్రాథమిక పాఠశాలలో గివ్ ఫర్ గుడ్ సంస్థ వ్యవస్థాపకురాలు సమైక్య సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరి, స్నాక్స్‌ను అందించారు. అలాగే హుస్నే నాబాద్ ప్రాథమిక పాఠశాలలో చదివి ఉపాధ్యాయుడైన పూర్వ విద్యార్థి ఎం.శశికాంత్ అందించిన కంప్యూటర్‌ను కూడా ఎంఈఒ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.అమరేందర్ రెడ్డి, గివ్ ఫర్ గుడ్ సంస్థ వ్యవస్థాపకులు సమైక్య, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.శశికాంత్, పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మన్ బి.రాంప్రసాద్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యార్థులు చిత్తశుద్ధితో చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చు

## -ప్రవచనాకర్త పద్మశ్రీ గరికపాటి నరసింహారావు

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

విద్యార్థులు క్రమశిక్షణతో, కలిసికట్టుగా సూక్ష్మ దర్శనం చేయాలని, అవగాహనతో చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చు అని ప్రవచనాకర్త, ఆధ్యాత్మిక ప్రవచనవేత్త పద్మశ్రీ గరికపాటి నరసింహారావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రేరణోపన్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని యువత సన్మార్గ దర్శనం అనే అంశంపై ప్రసంగించారు. విద్యార్థులు చదువులో శ్రమ పడాలని, ఏకాగ్రతకు ఎన్ని అడనంకులు ఎదురైనా మనసుకు దరిచేరకుండా సాధన చేయాలన్నారు. ఈర్ష్య, అసహనం, నిరుత్సాహం, అసంతృప్తి, సందేహాలతో గడపడం విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగిస్తాయని వాటిని జయించాలని తెలిపారు. ఎవరైతే ఓర్పుతో అభ్యాసం చేస్తారో వారు లక్ష్యాలను చేరుకుంటారని, వ్యసనాలకు దూరంగా ఉండాలని హిత బోధ చేశారు. కళాశాల పాలకవర్గం గౌరవాధ్యక్షులు వనం వీరేశందర్ మాట్లాడుతూ.. కళాశాల త్వరలో జరుపుకుంటున్న స్వర్ణోత్సవం సందర్భంగా కళాశాలలో ప్రేరణ ఉపన్యాసం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ వంశ తిలక్ అవధాని, వైస్ చైర్మన్ అనిల్ మిశ్రా, కోశాధికారి ఆనంద్ కుమార్, పాలకవర్గ సభ్యులు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ గంజి రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులుగా తాడూరి బాల శంకర్

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

భారతీయ జనతా కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులుగా తాడూరి బాలశంకర్‌ను నియమిస్తూ బుధవారం బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాడూరి బాల శంకర్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీ నిబంధనలకు కట్టుబడి రైతుల సమస్యలపై నిరంతరం పోరాడి, పార్టీ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ రైతులను చైతన్యం చేస్తానని అన్నారు. తన నియమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పట్టణ అధ్యక్షులు రాత్నపురం బలరామ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయదశరథ, పట్నం శ్రీనివాస్, జనేపెల్లి శ్యాంసుందర్ రెడ్డి, చందా మహేందర్ గుప్తా, నరాల శ్రీనివాస్, పకీర్ రాజేందర్ రెడ్డి, పాదరాజు ఉమ శంకర్ రావు, పట్నం కపిల్, నరాల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

# పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి (ప్రభాతవార్త):



పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమీషనర్లు రవి కిరణ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, సంబంధిత కమిటీ అధికార, అనధికారిక మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక, భక్తిభావం అలవర్చుకోవాలి

ఆలేరు (ప్రభాతవార్త):



ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత, భక్తి భావం అలవర్చుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో వి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్దకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు.

# వినాయకుడి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):

యాదగిరిగుట్ట పట్టణంలో వంగపల్లి గ్రామంలో ఆలేరు పట్టణంలో పలు వినాయక మండపాల వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినాయక కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ గండిని పూడ్చటంలో అలసత్వం సరికాదు

**- ఎన్ఎస్పీ అధికారుల నిర్లక్ష్యంతో ఎండుతున్న పంట పొలాలు**

**- గండిని పూడ్చి రైతులను ఆదుకోవాలి**

**- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్**

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త)*



అధికారుల నిర్లక్ష్యంతో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు ఏర్పడ్డ గండిని పూడ్చకపోవడంతో రైతుల పొలాలు ఎండిపోతున్నాయని సిపిఐ అనుబంధ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ముక్త్యాల మేజర్‌కు పడిన గండి ప్రాంతాన్ని సంఘ నాయకులతో కలిసి పరిశీలించి అనంతరం మాట్లాడుతూ 20రోజుల క్రితం భారీ వర్షాల వల్ల గండి ఏర్పడి ఉన్న ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు మరమ్మతులు పూర్తి చేయకపోవడం ఇరిగేషన్ అధికారుల వైఫల్యమేనని ఆయన అన్నారు. గండి వల్ల మునక 500 ఎకరాలైతే కింది స్థాయి పొలాలకు నీరందక 50 వేల ఎకరాలు ఎండిపోతున్నాయని అన్నారు. ఇరిగేషన్ అధికారులు భారీ వర్షాల సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం, ఎన్ఎస్పీ కాలువ ఆధునీకీకరణ పనుల్లో నాణ్యత లేకపోవడం వల్ల ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పరిస్థితి మరోసారిభారీ వర్షాలు వస్తే గండి పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. సాగర్ ప్రాజెక్ట్‌లో నీరు సమృద్ధిగా ఉందని అధికారులు కాలువల పర్యవేక్షణ స క్రమంగా నిర్వహించి వెంటనే ఎడమ కాలువకు, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, నాయకులు ఎల్లావుల రమేష్, మామిడి నర్సయ్య, జక్కుల రమేష్, తురక అంజయ్య, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 25న మత్స్యకారుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త)*



సెప్టెంబర్ 25న ఇబ్రహీంపట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో సెప్టెంబర్ 25న జరిగే మత్స్య కార్మికుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శీలం శ్రీను అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో సదస్సు గోడపత్రికను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని చెరువుల్లో పెంచేందుకు ఉచిత చేప పిల్లలకు బదులు నగదును ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన మత్స్యకార్మికులకు పింఛన్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఇబ్రహీంపట్టణంలో జరిగే మత్స్య కార్మిక సదస్సు శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, వాకిటి శ్రీహరి ముదిరాజ్, ముఠా గోపాల్, మెట్టు సాయికుమార్‌తోపాటు ముదిరాజ్ కోఆపరేటివ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. సదస్సు నుజయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోసనబోయిన హుస్సేన్, శీలం వెంకన్న, చింతకాయల పర్వతాలు, ఇంటి తిరపయ్య, చింతకాయల యశోద, పంగ కృష్ణ, పంగ వెంకటి, చింతకాయల గురవమ్మ, అమరబోయిన జానకిరాములుతదితరులు పాల్గొన్నారు.

# పొలాలకు నీరు అందించడంలో ప్రభుత్వం, అధికారులు విఫలం

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త)*



ఇటీవల కురిసిన వర్షాలకు ముక్త్యాల బ్రాంచ్ కాలువలకు పడిన గండ్లను పూడ్చకపోవడంతో రైతులు వేసిన పొలాలు ఎండిపోయాయని ఈ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని హుజూర్‌నగర్ మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ మండలపరిధిలోని అమరవరం గ్రామంలో రైతులు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించకపోవడం వల్ల గండి పడి 20 రోజులు అవుతున్నా దాన్ని పూడ్చే విషయంలో నీటి పారుదలశాఖ అధికారులను సమన్వయం చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. కాలువ గండి పూడ్చే పనులను త్వరితగతిన పూర్తిచేసి ఎండిపోతున్న రైతుల పొలాలకు నీళ్లు అందించి పంటలను కాపాడాలని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఈ సందర్భంగా ఆయన కోరారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్‌లో కురిసిన భారీ వర్షాలకు పంట కొట్టుకుపోయిన రైతులకు, నీళ్లు లేక పంటఎండి పోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, ఉస్తేల లింగారెడ్డి, కట్ట రాంరెడ్డి, సాముల నర్సిరెడ్డి, వెంకటాచారి, నాగిరెడ్డి, సైదులు, నాగయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# గైనకాలజిస్ట్ డాక్టర్లను పూర్తి స్థాయిలో నియమించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త)*



హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టులు పూర్తి స్థాయిలో నింపి డాక్టర్లను అందుబాటులో ఉంచాలని ఓయు జెఏసి నాయకులు సోమగాని నరేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలంకు వైద్యులను నియమించాలని వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ పేద, బడుగు వర్గాలు వైద్య సేవల కోసం వచ్చే ప్రభుత్వ ఆస్పత్రిలో 7గురు గైనకాలజిస్ట్‌లకు గాను ముగ్గురు గైనకాలజిస్ట్‌లు పని చేయడం వల్ల పూర్తిస్థాయిలో గర్భిణీ స్త్రీలకు సరైన వైద్య చికిత్సలు అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డ్యూటీ డాక్టర్లు స క్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని ఆస్పత్రిలో 24 గంటలు పూర్తి స్థాయిలో అందరు డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాదె నర్సయ్య, హైకోర్టు న్యాయవాది ఇస్లావత్ బాలాజీ నాయక్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త)*

హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేయబడిన పలు వాహనాలకు సెప్టెంబర్ 20న హుజూర్‌నగర్ ఎక్సైజ్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్అధికారి లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ జిన్నా నాగార్జునరెడ్డి బుధవారం తెలిపారు. ఈ వేలంలో పాల్గొన దలచిన వారు సెప్టెంబర్ 20వ తేది ఉదయం 9 గంటలకు స్టేషన్‌లో ముందస్తుగా డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన పసికందు మృతి

**- మూడు రోజుల కింద జరిగిన సంఘటన**

**- నర్సులతో కాన్పుకు యత్నం, శిశువు మృతి**

**- వైద్యుల నిర్లక్ష్యమే కారణం అంటున్న పసికందు తల్లి దండ్రులు**

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త)*

హుజూర్‌నగర్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన పసికందు మూడు రోజుల క్రిందట మృతి చెందగా పసికందు తల్లి, బంధువులు హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి వచ్చి ఆందోళన చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మఠంపల్లి మండలం గుర్రంబోడు తండాకుచెందిన బాసిపాక రేణుక పురిటి నొప్పులతో బాధపడుతూ హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి భర్త నాగరాజుతో కలిసి రెండు రోజుల క్రితం రాగా కాన్పు కోసం స్థానిక ఆస్పత్రి డాక్టర్లు నార్మల్ డెలివరీ చేస్తామని చెప్పి 14 గంటల పాటు సెలైన్ బాటిల్ పెట్టి కాన్పు నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ అయిన తన భార్య రేణుకను పట్టించుకోలేదన్నారు. ఉదయం నుంచి నొప్పులు పడుతున్న భార్యకు చికిత్స అందించకపోవడం పట్ల భర్త నాగరాజు వైద్య సిబ్బందిని నిలదీయగా మహిళ డాక్టర్ అందుబాటులో లేకుండా ఇద్దరు నర్సుల చేత అమానవీయంగా ప్రవర్తించి గర్భిణీని కాలుతో పొట్టమీద నొక్కుతూ రేణుకకు డెలివరీ చేయడానికి ప్రయత్నించారని ఈ విషయంలో శిశువును బలవంతంగా కాలు పట్టి బయటకు లాగడం వల్ల శిశువు చనిపోవడం జరిగిందని తెలిపారు. వైద్యం అందించాల్సిన మహిళ డాక్టర్ పట్టించుకోకుండా, విధులకురాకుండా నర్సులతో తెలిసీ తెలియని వైద్యం అందించి తన పసికందు మృతికి కారణమయ్యారని తెలిపారు. ఈ విషయంలో శిశువు చనిపోయిన విషయం చెప్పకుండా పసికందులో కదలిక లేదని మెరుగైన చికిత్స కోసం తనతో పసికందునుసూర్యాపేట ఏరియా స్పత్రికి తీసుకు వెళ్లాలని చెప్పడంతో తీసుకు వెళ్లినట్లు భర్త నాగరాజు తెలిపారు. ఈ క్రమంలో పసికందు చికిత్స కోసం సూర్యాపేటకు తీసుకు వెళ్లానని అక్కడి స్థానిక డాక్టర్లు చూసి అప్పటికే శిశువు మృతి చెందినట్లు తెలిపారన్నారు. డాక్టర్లు తన భార్యకు కాన్పుకు సరైన వైద్య చికిత్స చేయకుండా బాబు చనిపోయిన తర్వాత సూర్యాపేట ఆస్పత్రికి మెరుగైన చికిత్సకు వెళ్లాలని తనతో శిశువును పంపించారని కానీ అప్పటికే శిశువు మృతి చెందాడని తల్లి దండ్రులు రేణుక నాగరాజులు ఆరోపించారు. ఈ విషయమై బుధవారం డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ కోటాచలం విచారణకు వచ్చి పూర్తి స్థాయిలో విచారణ జరిపి డాక్టర్ తప్పిదం అని తేలితే చర్యలుచేపడతా మన్నారు. వైద్య సిబ్బంది రోగుల పట్ల స్నేహభావంతో వ్యవహరించాలని పూర్తి స్థాయిలో ఆస్పత్రిలో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రి గైనకాలజిస్ట్, నర్సులపై చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు బాషిపాక రేణుక నాగరాజులు డిఎంఅండ్ హెచ్‌వోను కోరారు.



# బాలుడిని గాయపరిచిన వ్యక్తికి మూడేళ్లు జైలు శిక్ష జరినామా

అడ్డగూడూరు ప్రభాతవార్త:



బాలుడిని కర్రతో కొట్టి గాయపరిచిన వ్యక్తికి రామన్నపేట జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్.చందన మూడేళ్లు జైలు శిక్షతో విధిస్తూ తీర్పు వెలువడినట్లు అడ్డగూడూరు ఎస్సై డి.నాగరాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన ఇటికాల వెంకన్న భార్య రాధిక అక్క కుమారుడైన పాలడుగు గణేష్ వెంకన్న ఇంటికి చుట్టపు చూపుగా వచ్చారు. సెప్టెంబర్ 30, 2018న రాత్రి సమయంలో వెంకన్న కాలకృత్యాల కోసం గణేష్‌ను ఆరుబయటకు తీసుకువెళ్లి మద్యం మత్తులో అకారణంగా గణేష్‌ను కర్రతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. మరుసటి రోజు బాధితుడి తాత ఎర్ర లింగయ్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై శివనాగ ప్రసాద్ నిందితులపై కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించి, కోర్టులో చార్జిషిట్ దాఖలు చేశారు. నేరంరుజువు కావడంతో వెంకన్నకు మూడేళ్ల జైలు శిక్షతోపాటు రూ.3వేల జరినామా విధిస్తూ మెజిస్ట్రేట్ చందన తీర్పు వెల్లడించారని, ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంతో కృషి చేసిన ఎస్సై శివ నాగప్రసాద్‌ను, కోర్టు కానిస్టేబుల్ కప్పల నరేష్‌ను చౌటప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి అభినందించినట్లు ఎస్సై తెలిపారు.

# తుంగతుర్తి వార్త

## రేపు మండల స్థాయి రాజకీయ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం

### -గుర్తింపు పొందిన పార్టీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరు కావాలి: ఎంపీడీవో

అడ్డగూడూరు ప్రభాతవార్త:

రాష్ట్ర ఎన్నికల కమీషనర్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ ఓటరు జాబితా ఆధారంగా వార్డు వారీగా రూపొందించిన ముసాయిదా జాబితాను ఓటర్ జాబితాను అన్ని ఇటీవల గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించామని బుధవారం ఎంపీడీవో శంకరయ్య తెలిపారు. వీటిపై అభ్యంతరాలు స్వీకరించి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ ప్రతినిధులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మండల స్థాయి ప్రత్యేక సమావేశానికి రాజకీయ పార్టీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరుకావాలని ఆయన కోరారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం

చండూరు రూరల్,18సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండంలోని బోడంగిపర్తి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం కార్యక్రమాన్ని నిర్వహిఒంచారు.కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఎం.సుజాత మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనానికి పోషకాహారం ఎంతగానో దోహదపడుతుందని ,ఎక్కువగా మహిళలు,కిషోర బాలికలు రక్తహీనతకు గురవుతున్నారని ,నివారణకు హిమోగ్లోబిన్ ,రక్త శుద్ధికొరకు ఐరన్ మాత్రలు ఉపయోగించుకోవాలని అన్నారు. అందుబాటు ధరలో లభించే కూరగాయలు,తృణ ధాన్యాలతో తక్కువ ఖర్చుతో తయారయ్యే ఆహార పదార్థాలను తయారు చేసుకోవాలని ,చిరు ధాన్యాలలలో ఎక్కువ పోషకాలు లభిస్తాయని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే బాలామృతంలో విలువైన పోషకాలు ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎస్‌కె షబాన,వి.వనజాత,ఎఎన్ఎం శ్రీలత,ఆశ రోజా,గర్భిణీలు,బాలింతలు, పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జయిని జ్యోతిర్లింగ ఆలయం సందర్శించిన మంత్రి ఉత్తమ్ పద్మావతి దంపతులు

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సతీమణి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి దంపతులు బుధవారం మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దేశంలో ఎంతో ప్రాశస్తి పొందిన ఉజ్జయిని మహా కాళేశ్వర జ్యోతిర్లింగ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దంపతులు ఇరువురు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటి నిర్వాహకులు ఉత్తమ్ దంపతులకు ఆహ్వానం పలికి దేవాలయంలో శాలువాతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందించారు.



## ఉద్యమకారుడు లింగారెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నకిరేకల్ 18 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు నకిరేకల్ పట్టణానికి చెందిన యానాల లింగారెడ్డి ఇటీవల మరణించగా వారి సంతాప సభను బుధవారం నాడు నకిరేకల్ పట్టణంలోని లక్ష్మి సుజాత ఫంక్షన్‌హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చెరుకు సుధాకర్, పూజర్ల సాంబయ్య, యాతాకుల అంజయ్య, గాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో మహిళ మృతి

నాగారం 18 ప్రభాతవార్త

విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో మంటల్లో కాలి మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన మహంకాళి రాములు భార్య మహంకాళి వెంకటమ్మ(56) సాయంత్రం నిద్రిస్తున్న సమయంలో ఇంటిలోని స్విచ్ బోర్డులో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి మంచంను చుట్టిముట్టి దుప్పట్లు అంటుకోవడంతో మంటల్లో చిక్కుకోని కాలి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతురాలి భర్త రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ ఐలయ్య తెలిపారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని ఇంటికి ఆహ్వానించిన నారబోయిన రవి

నల్గొండ 18 ప్రభాతవార్త

వ్యక్తిగత పనులపై బెంగుళూరు వెళ్లిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్-స్వరూప రాణి మునుగోడు మాజీ జడ్పిటిసి ఆహ్వానం మేరకు బెంగుళూరులోని వారి నివాసానికి హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. తమ నివాసానికి మొదటిసారిగా వచ్చిన ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి తమ సహచర మిత్రులతో కలిసి స్వాగతం పలికిన నారబోయిన రవి స్వరూప ముదిరాజ్ దంపతులు



## మహాలక్ష్మి పథకం లబ్దిదారులకు శాంక్షన్ కాపీలు అందజేత

నేరేడుచర్ల సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఎని్నకల ముందు ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సబ్సిడికి అర్హులైన లబ్దిదారులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ శాంక్షన్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని రానివారు అధైర్యపడవ్దని అన్నారు. ఈ కార్య క్రమంలో కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ అలక సరిత, కౌన్సిలర్లు కొణతం చిన వెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, బాష, సాయిరాం, సరిత, లలిత, నాగవేణి, ఆర్పీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీలో అన్నప్రాసనం

తిరుమలగిరి 18 ప్రభాతవార్త

మండలంలోని తొండ గ్రామంలో అంగన్‌వాడీ పాఠశాలలో పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీజ మాట్లాడుతూ చిరుధాన్యాలు తినడం వలన పౌష్టికాహారం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మంగమ్మ, కైరునీసా, పంచాయతీ కార్యదర్శి యాకుబ్‌రెడ్డి, బాలింతలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## కృష్ణవేణి స్కూల్‌లో ప్రతిష్టించిన వినాయకుడి నిమజ్జనం

తిరుమలగిరి 18 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహాన్ని బుధవారం నిమజ్జనం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా మంచి మార్గంలో నడుచుకోని ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థానానికి వెళ్లాలని సూచించారు. పాఠాలు నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిపెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నగేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



# విగ్రహం చేయి విరగ్గొట్టారు

## దాతలు సహకరిస్తే కొత్త విగ్రహాలు

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



మరో నెలరోజుల్లో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం కానున్న తరుణంలో గూడూరులోని బతుకమ్మఘాట్ వద్ద ఉన్న తల్లి కూతుళ్ల విగ్రహాల్లో ఒక విగ్రహం చేయి విరిగిపోయింది. మండలంలో అత్యంత వైభవోపేతంగా గూడూరు మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకు అనుగుణంగా బతుకమ్మలను చేతబూనిన తల్లి కూతుళ్ల విగ్రహాలను పదేళ్ల క్రితం అప్పటి సర్పంచ్ మోతీలాల్ చొరవతో ప్రస్తుత జాతీయ ఎస్టీకమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ సోదరుల సహకారంతో ఇక్కడ ఏర్పాటు చేసారు. కాగా మూడేళ్ల క్రితమే కూతురు విగ్రహానికి చెందిన చేయి ఒకటి విరిగిపోగా తాత్కాలికంగా సిమెంట్‌తో అతికించి కార్యక్రమాలు నెట్టుకొస్తున్నారు. అయితే ఈ సారి కూడా ఇటీవలే కూతురు విగ్రహం చేయి భుజం వరకు విరిగిపోయింది. ఇది ఆకతాయిల పనా లేక కోతుల వల్ల విరిగిపోయిందా తెలియని పరిస్థితి ఉంది. ఇలా ప్రతి సంవత్సరం చేతులు విరిగిపోతున్న విగ్రహానికే మర్మతులు చేయించి వేడుకలు నిర్వహించడం ఇబ్బందికరంగా మారింది. స్థానికంగా ఎవరైనా దాతలు ముందుకొచ్చి కొత్త విగ్రహాలు తెప్పిస్తే గ్రామపంచాయతి పరిధిలోని ఆడపడుచులు ఆనందం వ్యక్తం చేస్తారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. విగ్రహాలు పెడితే వాటికి రక్షణగా రెయిలింగ్ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందంటున్నారు. ఎవరి హృదయం స్పందిస్తుందో చూడాలి మరి.

# పరిపాలనా దక్షతతో దేశానికి ప్రపంచ ఖ్యాతి

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

తన పరిపాలనా దక్షతతో ప్రధాని నరేంద్రమోడీ భారతదేశ ఖ్యాతిని



ప్రపంచ వ్యాప్తం చేస్తున్నారని బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు చెల్పూరి రాజు అన్నారు. మోడీ జన్మదినం నేపథ్యంలో గూడూరులో బిజెవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. భావిభారత నిర్మాణానికి కృషి చేస్తున్న ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా తాము ఈ కార్యక్రమం చేపట్టడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజుతో పాటు ఆసుపత్రి సూపరిండెంట్ వీరన్న, బత్తుల లక్ష్మణ్, భాస్కర్, అనిల్, శరత్, రమేష్, నగేష్ పాల్గొన్నారు.

# ఆదివాసీల ఆధ్వర్యంలో పెద్దల పండుగ

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

ఆదివాసీల సాంప్రదాయ పండుగల్లో ఒకటైన పెద్దల పండుగను మండలానికి చెందిన ఆదివాసీ కుటుంబాల ఆధ్వర్యంలో బుధవారం జరుపుకున్నారు. ప్రతి యేడాది ఉత్తర కార్తె మొదటి బుధవారం ఆనవాయితీగా జరుపుకునే ఈ పండుగ సందర్భంగా అడవిలోకి వెళ్లి ప్రకృతి దేవతలను పూజించారు. సాంప్రదాయ రీతిలో పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కుల పెద్దలు పొడుగు కృష్ణమూర్తి, చాపల నాగయ్య, దారం స్వామి, ఐలబోయిన వీరయ్య, భద్రయ్య, సమ్మయ్య, వెంకన్న, లక్ష్మీనర్సు, వెంకన్న, ప్రభాకర్, శ్రీనివాస్, నరసయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీపై దూషణలు అర్ధరహితం

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

ఎఐసిసి అగ్రనేత, పార్లమెంటు సభ్యుడు, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబానికి చెందిన రాహుల్‌గాంధీని మహారాష్ట్రకు చెందిన బిజెపి దూషించడం అర్ధరహితం, అవివేకమని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి తీవ్రంగా ఖండించారు. గూడూరులో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్



రాధ, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. దేశాన్ని అనేక సంవత్సరాలు పరిపాలించి ప్రజా సంక్షేమం కొరకు కృషి చేసిన కుటుంబానికి చెందిన రాహులగాంధీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే విషయంలో ప్రధాని మోడీ స్పందించకపోవడం విచారకరమన్నారు. పార్లమెంటులోని ప్రధాన ప్రతిపక్షనేతగా ప్రజల సమస్యల పట్ల మాట్లాడే వ్యక్తిని దూషించడం గర్హనీయమని, వెంటనే క్షమాపణలు చెప్పకపోతే కాంగ్రెస్‌పార్టీ పెద్దెత్తున ఆందోళనలు కొనసాగిస్తుందన్నారు. అవసరమైతే రాహుల్‌గాంధీని దూషించిన సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. తెలంగాణ సచివాలయం వద్ద దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల బిఆర్ఎస్ చేస్తున్న యాగీ వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎండి యాకుబ్‌పాషా, చందు శ్రీనివాస్, సోమన్న, కన్నబోయిన వెంకన్న, అమరేందర్‌రెడ్డి, ఐలయ్య, వెంకట్‌రెడ్డి, యాదగిరి, పెసరి శివ, చందులాల్, హెచ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం జెడ్పీహైస్కూల్ నుండి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ కొరకు పోటీ పరీక్షల్లో పాల్గొనబోతున్న విద్యార్థులకు ఒక్కరుమారిన చాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్టడీ మెటీరియల్



అందజేసారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వాంకుడోతు గోపినాథ్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు సామాజిక, విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఏపూరు విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షహీదలీ, లక్షపతి, జగదీష్ పాల్గొన్నారు.

# ఇన్సురెన్స్ చెక్కు అందజేత

*కేసముద్రం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గాలి వెంకటేశ్వర్లుకు ఓ ఇన్సురెన్సు సంస్థ ద్వారా మంజూరైన బీమా చెక్కును మహబూబాబాద్‌రూరల్ సిఐ సర్వయ్య, స్థానిక ఎస్ఐ మురళీధర్‌రాజ్‌లు బుధవారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేసారు. వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందగా ఆయన చేసిన పాలసీకి చెందిన మంజూరైన మొత్తం రూ.6.10 లక్షలను చెక్కు రూపంలో అందజేసారు. కార్యక్రమంలో బీమా సంస్థ ప్రతినిధులు వినయ్, సంతోష్, శరత్, దస్రునాయక్, అల్లి రమేష్, శాగంటి రాములు, సంతోష్, లావణ్య, హాలు, శివ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఇటీవల మృతి చెందిన ఎస్‌కె అజీజ్, ఎస్‌కె పాషాల కుటుంబ సభ్యులను బిఆర్ఎస్‌పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల వారికి బియ్యం సాయంగా అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్‌తో పాటు నాయకులు రహీంపాషా, కటార్‌సింగ్, వెంకటేశ్వర్లు, సురేష్‌నాయక్, రెడ్యా, రాములు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నర్సంపేటలో మెడికల్ కళాశాల ప్రారంభం

## -హాజరుకానున్న మంత్రులు, ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

నేడు నర్సంపేట శివారు సర్వాపురం పాఖాల రోడ్డులో నిర్మించిన



ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు జిల్లా ఆసుపత్రులను ప్రారంభించేందుకు వైద్య ఆరోగ్యశాఖామంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రెవిన్యూ శాఖ, జిల్లా ఇంచార్జి శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా స్‌రెడ్డిలు ప్రారంభి ంచనున్నారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరిశీలించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లలో భాగస్వాములు అయ్యారు. రూ.83 కోట్ల నిధులతో గత ప్రభుత్వం మెడికల్ కళాశాలతో పాటు జిల్లా ఆసుపత్రికి నిధులు మంజూరి



చేయగా పనులు పూర్తి కావడంతో ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ సంవత్సరం 50 ఎంబిబిఎస్ సీట్లు భర్తీ చేసి కళాశాల నిర్వాహణ కొనసాగించనున్నారు. మెడికల్ కళాశాల నిర్మాణంతో నర్సంపేట మెడకల్ హబ్‌గా రూపుదిద్దుకోనుంది. భవిష్యత్‌లో కూడా నర్సింగ్ కళాశాలను సైతం నిర్మించాల్సి ఉండగా అందుకు ఎమ్మెల్యే దొంతి మాధ వరెడ్డి పనులకు శ్రీకారం చుట్టే కార్యచరణ చేపట్టారు. మంత్రులతో పాటు ఎంపి బలరామ్‌నాయక్, ఇతర ఎమ్మెల్యేలు హాజరుకున్నట్లు అధికారులు తెలిపారు.

# అత్యాచార నిందితుడిని ఉరితీయాలి

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

జైనూర్‌లో ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసి హత్యాయత్నానికి పాల్పడిన దుండగుడిని ఉరితీయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సుధాకర్ డిమాండ్ చేసారు. గూడూరులో ఆయన మాట్లాడుతూ నిందితుడిపై ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు ద్వారా విచారణ జరిపి ఉరి తీసేంతవరకు తమ సంఘం పోరాడుతుందన్నారు. జైనూర్ ఘటనలో ఎదురుదాడికి దిగిన వర్గాలపై వెంటనే ఎస్టీఎస్సీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని, రేషన్‌కార్డు, ఓటరు ఐడి కార్డులను రద్దు చేయాలని, వ్యాపార హక్కులు కూడా పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేసారు. భాధిత ఆదివాసీ మహిళకు కార్పోరేట్ వైద్యాన్ని అందించి ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి మండల అధ్యక్షుడు దారం సాంబరాజు, జిల్లా కార్యదర్శి దారం నరేష్, దారం భరత్, బంగారు మధుకర్, కొట్టెం రాజేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

గూడూరు మండలకేంద్రానికి చెందిన పలువురికి సిఎంఆర్ఎఫ్ కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతో గూడూరుకు చెందిన పాండవుల పద్మ, ఎలికట్టె జయంత్, దారావత్ జామ్లు, మహబూబ్‌పాషాలకు రూ.2 లక్షల ఆర్థికసాయం సిఎంఆర్ఎఫ్ నుండి మంజూరైందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, చంటి స్వామి, ఎండి రసూల్, ఎలమందల శ్రీనివాస్, సయ్యద్‌పాషా, అశోక్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు తదితరులు

# రైతులకు అండగా ప్రభుత్వం

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

*తిరుమలగిరి 18 ప్రభాతవార్త*

రైతు సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్న రైతు ప్రభుత్వమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం జనగాం జిల్లా కొడకండ్ల మండలం బయ్యన్న వాగు వద్ద ఎస్ఆర్ఎస్పి రెండవ దశ కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌లో రాహుల్ గాంధీ చేసిన డిక్లరేషన్ ప్రకారం రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేశాడని రైతులకు 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ అయిందని అన్నారు. టెక్నికల్‌గా సమస్య ఉన్న రైతుల ఇళ్లళ్లకు వచ్చి వారి వివరాలు సేకరించి వారికి కూడా రుణమాఫీ చేస్తారని చెప్పారు. ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేయడంతో సూర్యాపేట తుంగతుర్తి నియోజకర్గంలోని 2 లక్షల 13 వేల ఎకరాలకు నీరు అందుతుందని చెప్పారు. 450 కోట్లతో ఎస్సారెస్పీ కాల్వకు లైనింగ్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. రుద్రమ చెరువును రిజర్వాయర్‌గా చేస్తామని రిజర్వాయర్ చేయడం వల్ల అదనంగా లక్ష ఎకరాలకు నీళ్లు అందుతాయని తెలిపారు. శాలిగౌరారం మండలంలోని ఆసిఫాబాద్ కాలువ మరమ్మత్తులు చేసి 15 చెరువులను నింపామని తెలిపారు. పోతిరెడ్డిపాడు కాల్వకు 13 కోట్లతో లైనింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. 10 ఏళ్లలో సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలనే సోయి బిఆర్ఎస్ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా పేరు మార్చడంతోనే అది బొందల గడ్డ పార్టీగా మారిపోయిందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులకు, కాంగ్రెస్‌కే సంబంధం ఉందని బిజెపికి ఏలాంటి సంబంధం లేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ అని బిఆర్ఎస్ భోగాల పార్టీ అని ఎద్దేవా చేశారు. కోటిలోని మహిళా యూనివర్సిటికి సాయుధ పోరాటంలో దొరలకు సవాల్ విసిరిన చాకలి ఐలమ్మ పేరు పెట్టాడని తెలిపారు. చేనేత యూనివర్సిటికి కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు, ప్రజా భవన్‌కు మహాత్మ జ్యోతిరావు పూలే భవనం పేరు పెట్టారని చెప్పారు. తొండ గ్రామంలో 200 కోట్లతో 25 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరై ప్రారంభం కూడా జరిగిందని తెలిపారు. అసంపూర్తితో వదిలేసిన బిక్కేరు వాగుపై ఐదు చెక్‌డ్యాంలను పూర్తి చేయించి వాగులో నీళ్లు నిలవడానికి కృషి చేశామని తెలిపారు. వెనకబడిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలబెట్టడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. త్వరలో ఇండస్ట్రీయల్ పార్కును మంజూరు చేయించడానికి కృషి చేస్తానని తెలిపారు. వ్యవసాయం విద్య ఇండస్ట్రీయల్ పార్కు వంటి ఏర్పాటు చేస్తామని ఈ నెలలో నాలుగు మార్కెట్ కమిటీలను పూర్తి చేస్తామన్నారు. ఎస్ఆర్ఎస్పి కాల్వ కోసం పోరాడిన బి.ఎన్.రెడ్డికి జోహర్లు అర్పించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో నీళ్లు విద్యా వైద్యం రవాణా ఇండస్ట్రీయల్ సౌకర్యాలు కల్పించి తుంగతుర్తి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకొస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐబి డిఈ సత్యనారాయణ, ఏఈ అమర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్తి రాజయ్య, జమ్మిలాల్, కొండల్‌రెడ్డి, కందుకూరు లక్ష్మయ్య, శాగ ంటి రాములు, యాదవరెడ్డి, రాముగౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్‌కు హైకోర్టులో చుక్కెదురు

### -పార్టీ కార్యాలయం కూలగొట్టాలని హైకోర్టు ఆదేశం

*నల్లగొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*

నల్లగొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15రోజుల్లోగా కూలగొట్టాలని బుధవారం హైకోర్టు ఆదేశించింది. పార్టీ కార్యాలయాన్ని



రెగ్యూలర్ చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పార్టీ కార్యాలయం కట్టిన తరువాత ఏ రకంగా అనుమతి ఇస్తారని హైకోర్టు ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా సూటిగా ప్రశ్నించింది. కట్టక ముందు అనుమతి తీసుకోవాలి. కాని కట్టిన తరువాత ఎలా అనుమతి తీసుకుంటారని పిటిషనర్‌ను అడిగింది. 15రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. లక్ష రూపాయల నష్ట పరిహారం బీఆర్ఎస్ పార్టీకి చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది.

## బీసీ గురుకుల విద్యార్థినుల సమస్యలను పరిష్కరించాలి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 18:*

హాలియా బీసీ బాలికల గురుకుల హాస్టల్‌లోని విద్యార్థినుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్అర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ ముదిగొండ వెంకటేశ్వర్లు



డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్అర్‌పీఎస్, ఎమ్ఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో హాస్టల్‌లను పరిశీలించి విద్యార్థులకు ఉన్న సమస్యలను హాస్టల్ ప్రిన్సిపాల్ క్రాంతిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు సంబందించిన మెనును సక్రమంగా అమలు చేసి నిత్యం ప్రిన్సిపాల్, పై అధికారులు పర్యవేక్షణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కూరగాయాలు సప్లై చేసే ఏజెన్సీ వారు కుల్లిపోయిన కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రమావత్ శోభన్‌బాబు, ఎమ్ఎస్ఎప్ నాయకులు మేదరి శేఖర్, యడవల్లి శ్రీనివాస్, శివనాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించేదే ఉపాధ్యాయులుః ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 18ః*

అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి, జ్ఞానం అనే వెలుగును ప్రసాధించేది ఉపాధ్యాయులే అని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం హాలియా లక్ష్మినర్సింహా గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సాగర్ నియోజకవర్గంలోని 200 మంది ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాజకీయ నాయకులు చట్టాలు తయారు చేయగలరు, పరిపాలన అదికారులు కావాల్సిన సౌకర్యాలను, పారిశ్రామిక వేత్తలు నాణ్యమైన వస్తువులను అందించగలరు కానీ వ్యక్తికి అత్యున్నతమైన వ్యక్తిత్వ, ప్రవర్తన, జ్ఞానాన్ని అందించగలిగే వారే మీరే అని పాఠశాలలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. 10 ఏళ్ల బీఅర్ఎస్ నిరంకుశ పాలనను అంతం చేసుకొని ప్రజా పాలనను అహ్వానించారని 2015 నుంచి ప్రమోషన్లు, 2018 నుంచి బదిలీలు, దశాబ్దాలుగా పీఈటీలను పీడీ ప్రమోషన్లకు ఎదురుచూసిన ఉపాధ్యాయులకు పరిష్కారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. హైస్కూల్‌లకు 10వేల నుంచి 25వేలకు, ప్రాథమిక పాఠశాలకు 5వేల నుంచి 10వేలకు గ్రాంట్ పెంచారని, కరెంట్ బిల్లులు రద్దు చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాలల బలోపేతానికి మీ పిల్లలను బడిలో చేర్పించడంతోనే మార్పుకు శ్రీకారం చూట్టాలని సూచించారు. అనంతరం ప్రతి ఉపాధ్యాయుడిని శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయ సంఘ నేతలు సీపీఎస్ విదానం రద్దు, పాత పెన్షన్ కొనసాగింపుపై సీఏం దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యేలను కోరారు. ఎమ్ఈవోలు బాలునాయక్, తరి రాముల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, డీటీడబ్ల్యువో రాజ్‌కుమార్, మాజీ జెడ్‌పీ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, చైర్మన్‌లు యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, అన్నపూర్ణ, నాయకులు యడవల్లి రంగసాయిరెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, కుందూరు వెంకట్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, పిల్లి అంజనేయులు, గౌని రాజారమేష్‌యాదవ్, భాస్కర్‌నాయక్, రామేశ్వరీ, వైన్స్ ప్రసాద్, కట్టేబోయిన అనిల్‌కుమార్, వెంపటి శ్రీనివాస్, నాగరాజు, నకిరేకంటి సైదులు, కృష్ణ, కాళం నారాయణరెడ్డి, పెరుమాళ్ల వెంకటేశం, గుర్రం సత్యనారాయణ, మేడేపల్లి మోహన్‌రావు, పాంపాటి శ్రీనివాస్, సక్రునాయక్, కృష్ణమూర్తి, శ్రీనివాస్, వెంకట్‌రాంరెడ్డి, ప్రసాద్, మదు తదితరులు పాల్గొన్నారు.







## కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం

*కేతేపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండల కేంద్రంలో చనిపోయిన మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి తల్లి గుడ్డింటి సందీప్, బంద అల్బేత్ కుటుంబాలను బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు.

